# రెవెన్యూ సమస్యలపై సబ్‌కలెక్టర్ ఆరా



**వరికుంటపాడు,ఆగస్ట్8,ప్రభాతవార్త :** మండలంలోని విరువూరు గ్రామంలో మేత పోరంబోకు భూమి ఫారెస్ట్‌కు అప్పగించడంతో గ్రామస్తులుపెట్టిన ఫిర్యాదుమేరకు కందుకూరు సబ్‌కలెక్టర్ విద్యాధరి గురువారం పరిశీలించారు.సర్వేనంబర్ 518,558లోని భూసమస్యలపై అర్జీలుఅందాయని సబ్‌కలెక్టరే స్వయంగ పరిశీలించారు.అలాగే గణేశ్వరాపురం గ్రామంలో సర్వేనంబర్117 డికెటి భూముల హద్దులగూర్చి అర్జీరాగ ఆమె పరిశీలించి లబ్దిదారునుంచి వివరాలు సేకరించారు.ఈభూమిలోనుండి రోడ్ పోవడంతో అందుకు సంబందించి పూర్తి స్థాయిలోహద్దులు చూపించాలని రైతలు కలెక్టర్‌ను అభ్యర్దించారు.ఈకార్యక్రమంలో ఇన్‌చార్జ్ తహసిల్‌దార్ నిమ్మల చెంచయ్య.ఆర్ఐ సాయి,విఆర్‌ఒలునారాయణ,నరసింప పాల్గొన్నారు.

## తహసిల్దారును సన్మానించిన జనసేన నాయకులు



**సంగం ఆగష్టు 8 ప్రభాతవార్త :** జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకర్గం ఇంచార్జి నలిశెట్టి శ్రీదర్ సూచనల మేరకు జనసేన పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఉపాధ్యాక్షులు,ఆత్మకూరు నియోజకర్గం చిరంజీవి యూత్ అద్యక్షులు,జనసేన పార్టీ సంగం మండలం సీనియర్‌నాయకులు దాడి కిరణ్ నేతృత్వంలో తహసిల్దారును శాలువాల కప్పి పూలమాల వేసి సన్మానించారు. నూతన తహసిల్దారు సోమ్లానాయక్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో రెవిన్యూ సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సంఘం మండలం నాయకులు,సంగం మండలం చిరంజీవి యూత్ అద్యక్షులు అత్తిపాటి కృష్ణమోహన్, జనసేన పార్టీ సంఘం మండలం నాయకులు రాపిన గురవరాజ్,సంగం మండలం జనసేనపార్టీ నాయకులు షేక్ అహ్మద్‌భాషా, సంగం మండలం నాయకులు అవినాష్, సంగం మండలం జనసేన పార్టీనాయకులు జయరాజ్, మాదవ్,వేణు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో డిఎస్పిల బదిలీ

**నెల్లూరు క్రైం, ఆగస్టు 8, ప్రభాతవార్త :** ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ముగ్గురు డిఎస్పిలను బదిలీ చేస్తూ ప్రభుత్వం తరపున డిజిపి ద్వారకా తిరుమల రావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. గూడూరు డిఎస్పిగా వివి రమణ కుమార్, నాయుడుపేట డిఎస్పిగా జి. చెంచుబాబు, ఆత్మకూరు డిఎస్పిగా కె. వేణుగోపాల్‌ను నియమించారు. ప్రస్తుత ఆత్మకూరు డిఎస్పి కోటారెడ్డిని డిజిపి కార్యాలయంలో రిపోర్టు చేసుకోవాల్సిందిగా ఉత్తర్వులు పేర్కొన్నారు.

## జిల్లాలో పలువురు సిఐల బదిలీ

**నెల్లూరు క్రైం, ఆగస్టు 8, ప్రభాతవార్త :** ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పలువురు సిఐలను బదిలీ చేస్తూ గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. నవాబుపేట సిఐగా అన్వర్ భాషాను, అక్కడ పనిచేస్తున్న బాబిని నాయుడుపేట స్టేషన్‌కు బదిలీ చేశారు. నెల్లూరు సౌత్ ట్రాఫిక్ సిఐగా ఉన్న మంద రోశయ్యను, దర్గామిట్ట సిఐటా బదిలీ చేశారు. గూడూరు సిఐగా జి. మంగారావు, సంఘం సిఐగా కె. వేమారెడ్డి బదిలీ అయ్యారు. ఆకాడు సిఐగా హుస్సేన్ భాష, సిఐగా మాకినేని మురళీకృష్ణ, ఆత్మకూరుకు జి. గంగాధర్ రావులను సిఐలుగా బదిలీ చేశారు. కావలి ఒకటో పట్టణ సిఐగా ఫిరోజ్ భాషాను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## ఇనమడుగు విద్యాకమిటీ ఏకగ్రీవం



**కోవూరు,ఆగస్టు 8 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎస్ఎంసీ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధారాణి ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఈ సమావేశానికి విద్యార్థులు అందరూ హాజరయ్యేలా తగు చర్యలు తీసుకున్నారు. ఇనమడుగు గ్రామానికి చెందిన ఆత్మ మాజీ చైర్మన్ కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కొల్లారెడ్డి సునీల్‌కుమార్ రెడ్డిలు ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఎస్ఎంసీ కమిటీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యేలా తగు చొరవ తీసుకున్నారు. కమిటీ చైర్మన్‌గా సుమలత, వైస్ చైర్మన్‌గా ఆత్మకూరు వేణులతో పాటు కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## గాదిరాజు రఘును పరామర్శించిన దొడ్డంరెడ్డి



**కోవూరు,ఆగస్టు 8 ప్రభాతవార్త :** కోవూరుకు చెందిన సీనియర్ పార్టీ నాయకులు గాదిరాజు రఘువీర్‌బాబు సతీమణి శారదమ్మ ఇటీవల మృతిచెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న వ్యవసాయ సలహా మండలి జిల్లా మాజీ చైర్మన్ దొడ్డంరెడ్డి నిరంజన్‌బాబురెడ్డి.. రఘును పరామర్శించి తమ సానుభూతి తెలియజేశారు. ఈ సమయంలోనే గుండె దిటవు చేసుకుని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు వేణుగోపాల్, వేమారెడ్డి శివకుమార్‌రెడ్డి, కేతా మల్లికార్జున్, తదితరులు ఉన్నారు.

# ఉద్యోగాల పేరుతో ఘరానా మోసం

**నెల్లూరు క్రైం, ఆగస్టు 8, ప్రభాతవార్త :** స్టాఫ్ నర్స్ ఉద్యోగాల పేరిట ఏడు మందిని మోసం చేసిన నిందితుడుపై సంతపేట పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకెళ్తే కడప నుండి వచ్చే నెల్లూరులో స్థిరపడిన కరిముల్లా అనే వ్యక్తి వైద్య ఆరోగ్యశాఖలో స్టాఫ్ నర్సు ఉద్యోగాలు భర్తీ చేస్తున్నారంటూ ఒక్క ఉద్యోగానికి రెండున్నర లక్షలు వరకు వసూలు చేశారు. ఈ క్రమంలోనే జిల్లా కలెక్టర్ సంతకాన్ని ఫోర్జరీ చేసి మరి అదితులకు కాల్ లెటర్లు పంపించారు. అవి నకిలీవని తెలపడంతో వారు పోలీసులు ఆచరించారు. విషయం బయటకు పొకడంతో తన సంతకం ఫోర్జరీ పై పోలీసులకు వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఫిర్యాదు చేశారు. గత తొమ్మిది నెలల నుండి అనేక మంది వద్ద నుండి రూ. 2 లక్షల నుండి 3 లక్ష వరకు నగదు వసూలు చేశారు. కాల్ లెటరు పొందిన బాధితులు ఉద్యోగంలో చేరేందుకు డిఎంహెచ్‌ఓ కార్యాలయాన్ని సంప్రదించగా ఇది ఫేక్ కాల్ లెటర్లని తేల్చడంతో తాము ఇచ్చిన నగదు ఇచ్చిన వ్యక్తిని నిలదీయగా అసలు విషయం వెలుగు చూసింది. ఈ సంఘటన పై ఫిర్యాదు అందుకున్న పోలీసులు ఏసు దర్యాప్తు చేపట్టారు.



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## రేపే జడ్‌పి సాధారణ సర్వ సభ్య సమావేశాలు



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 8, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా నూతన ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆగస్టు 10వ తేదిన ఉదయం 10.30 నిమిషాలకు సాధారణ సర్వ సభ్య సమావేశాలు జరుగుతాయని జిల్లా పరిషత్ సిఈవో కన్నమ్మ నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సాధారణ సర్వసభ సమావేశానికి జిల్లా మంత్రులు, పార్లమెంట్ సబ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొంటారని జడ్పి సిఈవో కన్నమనాయుడు తెలిపారు. సమీక్ష అంశాలు జిల్లా వ్యవసాయ శాఖ జలవనరుల శాఖ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, స్త్రీ , శిశువు, తదితర శాఖల అంశాలపై సమీక్ష ఉంటుందని తెలియజేశారు.

# వైసీపీ కార్యకర్తకు అండగా నిలిచిన మేకపాటి రాజగోపాల్ రెడ్డి



**ఉదయగిరి,ఆగష్టు 8,ప్రభాతవార్త :** దుత్తలూరు మండలం నందిపాడు గ్రామంలో టిడిపి పార్టీ నాయకుల దౌరజన్యముతో ఇబ్బంది పెట్టి వారు ఇంటిని ధ్వంసం చేయగా కోర్టును ఆశ్రయించిన కూడా టిడిపి నాయకులు ఆగడాలు నిలువరించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించడానికి వచ్చిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఉదయగిరి నియోజకవర్గ ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి వైసీపీ నాయకులు మీద కార్యకర్తల మీద దౌరజన్యాలు ఎక్కువయ్యాయని నారా లోకేష్ ఎర్రబుక్కు రాజ్యంగం నడుస్తుందని అన్నారు.వైసీపీ పార్టీ కార్యకర్తలకు నాయకులు అండగా ఉంటుందని ఎలాంటి కష్టమైన తాము న్యాయపరమైన చర్యల ద్వారా ముందుకెళ్తామని అన్నారు.ఆదే విధంగా వైసీపీ కార్యకర్త శ్రీనివాసులకు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెదిరింపు ధోరణి లో పరిపాలన చేస్తున్న టిడిపి నాయకులు అభివృద్ధి గురించి ఆలోచించాలని వైసీపీ నాయకులకు ఇబ్బంది పెట్టే విధంగా ఆలోచనలు మానుకుంటే మంచిదని హెచ్చరించారు.రాష్ట్ర నాయకత్వం దృష్టికి జరిగిన సంఘటన వివరాలను తీసెకెళ్లి మండల వెంటకేశ్వ ర్లకు పూర్తి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసు కుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో దుత్తలూరు మండల కన్వీనర్ దొంతి రెడ్డి వాసుదేవ రెడ్డి సింహా రెడ్డి జడ్పిటిసి సభ్యులు మోడీ రామాంజనేయులు గణపం బాలకృష్ణ రెడ్డి మండల శివ పాల్గొన్నారు.

# మాజీ మంత్రి డా. కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఘన స్వాగతం

**పొదలకూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త :** పొదలకూరు మండలంలోని పులికొల్లు గ్రామానికి విచ్చేసిన మాజీ మంత్రి డా. కాకాణి గోవర్ధన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పులికొల్లు గ్రామ పంచాయితీ పరిధిలోని రెండు పాఠశాలలకు విద్యా కమిటీ ఎన్నికల్లో విజయం సాధించిన వారిని ఆయన అభినందించారు. మాజీ ఎంపిటిసి సభ్యులు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లు పద్మమ్మ, నల్లు వెంకటేశ్వర్లు కుమారుని వివాహనికి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆహ్వానించారు. గెలుపోటములతో సంబంధం లేకుండా సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలకు ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉంటూ, అన్ని విధాలా అండగా నిలుస్తానని తెలిపారు. మాజీ మంత్రి రాకతో పెద్ద ఎత్తున విచ్చేసిన మహిళలతో పాటు, పులికొల్లు గ్రామ ప్రజలు భారీగా తరలివచ్చారు. ప్రజలందరినీ అభిమానంతో పలకరించి, మహిళలతో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆప్యాయంగా ముచ్చటించారు.



# రైతు శ్రేయస్సే మా లక్ష్యం : పొగాకు బోర్డు ఈడీ డాక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు

**కందుకూరు, ఆగష్టు 8, ప్రభాతవార్త :** రైతు శ్రేయస్సు తమ అంతిమ లక్ష్యమని పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ డాక్టర్ అద్దంకి శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం ఆయన కందుకూరు, పామూరు రోడ్డులోని 27వ వేలం కేంద్రాన్ని సందర్శించారు. ముందుగా ఆయనకు వేలం కేంద్రం నిర్వహణాధికారి కే.రాజగోపాల్‌రెడ్డి బోర్డు సిబ్బంది, కంపెనీ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. పూల బొకే అందజేసి దుశ్శాలువాతో సత్కరించారు. ముందుగా ఆయన వేలం కేంద్ర నిర్వహణాధికారి కే.రాజగోపాల్‌రెడ్డి, రీజనల్ మేనేజర్ ఎం.లక్ష్మణరావుతో కలిసి వేలంను పరిశీలించి అనంతరం కొత్తగా నిర్మించిన పరిపాలన భవనాన్ని, ఆధునీకరించిన భవనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ రైతు సోదరులు అనధికార బారన్‌ల నిర్మాణం చేపట్టవద్దని, పొగాకు బోర్డు అనుమతి ఇచ్చిన మేరకే పొగాకు పండించాలని ప్రస్తుతం ఉన్న మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని అధిక ధరలకు పొలాలు, బ్యారన్‌లు కౌలుకు తీసుకోవద్దని తెలిపారు. ప్రతి రైతు మోములో సంతోషాన్ని చూడడమే ఆయన లక్ష్యం అని అన్నారు. పొగాకు బోర్డు ఎప్పుడు రైతు ఉన్నతికి తోడ్పడుతుందని తెలిపారు. పొగాకు సెక్రటరీ దివి వేణుగోపాల్, రామాంజనేయులు, రైతు నాయకులు, రైతులు , పొగాకు బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.



# నగరంలో ఒకే రోజు వరుస చోరీలు



**నెల్లూరు క్రైం, ఆగస్టు 8, ప్రభాతవార్త :** జిల్లాలో వరుస చోరీలు ప్రజలను బెంబేలెత్తిస్తున్నాయి. గురువారం ఒక్కరోజే నగరంలోని రెండు ప్రాంతాల్లో దొంగతనాలు జరిగాయి. వివరాల్లోకి వెళ్తే స్థానిక వెంకటేశ్వరపురంలో బోర్లా వేణుగోపాల్ నివసిస్తున్నారు. ఈయన స్థానికంగా ఉన్న విజయ డైరీ పార్లర్‌లో ఉద్యోగ విరమణ చేశారు. గత వారం రోజుల కిందట కుటుంబ సభ్యులతో కలిసి బంధువుల శుభకార్యం నిమిత్తం వేరే చోటికి వెళ్లా రు. గురువారం తిరిగి వచ్చిన సుబ్బారావు ఇంటి తా ళాలు పగలగొట్టి ఉండడం గమనించి లోపలికి వెళ్లి పరిశీలించగా బీరువాలో ఉంచిన 15 సవర్ల బంగారు నగలు, అర కేజీ వెండి వస్తువులు రూ. 20 వేలు నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. వెంటనే నవాపేట పోలీసులకు సమాచారం ఇవ్వగా స్టేషన్ హౌస్ ఆఫీసర్ బాబి సంఘటన స్థలానికి చేరుకొని దొంగతనం జరిగిన తీరుతెన్నులను పరిశీలించారు. క్లూస్ టీం బృందం సంఘటనా స్థలంలో వేలి ముద్రలు ఇతర సాక్ష్యాలను సేకరించారు. బాధితుడి ఫిర్యాదుపై కేసునమోదు చేసుకునిదర్యాప్తు చేపట్టారు.

**ఎల్ఐసి కాలనీలో మరో చోరి :** స్థానిక ఎల్ఐసి కాలనీలో ఓ ఇంట్లో దొంగలు చొర బడి దొంగ తనానికి పాల్పడ్డారు. స్థానికంగా నివాస ముంటున్న ఏ. నరేంద్రనాథ్ తన కుటుంబ సభ్యుల తో కలిసి నిద్రిస్తుండగా, కొందరు గుర్తు తెలియని దొంగలు ఇంటి మెయిన్ డోర్‌ను చాకచక్యంగా పగలగొట్టి లోనికి ప్రవేశించారు. ఇంట్లోని మరో పడక గదిలో ఉన్న అల్మారాలో ఉంచిన రూ. 2.30 లక్షల నగదును దోచుకెళ్లారు. అదే అల్మారాలో ఉన్న బం గారు నగల జోలికి వారి వెళ్లకపోవడం గమనార్హం. అంతక్రితం ఇంటి కాపలదారు నివసిస్తున్న ఇంటి వద్దకు వెళ్లి బయట నుండి గొళ్లెం పెట్టి ఈ చర్యకు పాల్పడ్డారు. సంఘటన పై సమాచారం అందుకున్న దర్గా మిట్ట ఇన్చార్జి సిఐ రమేష్ బాబు సంఘటనా స్థలానికి చేరుకుని దొంగతనం జరిగిన తీరుతెనులను పరిశీలించారు. క్లూస్ టీం బృందం వేలిముద్రలు సేకరించారు. ఈ సంఘటన పై బాధితుల ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

# ఎన్నికల వరకే రాజకీయాలు.. పార్టీలకు అతీతంగా అభివృద్ధి

**నెల్లూరు రూరల్, ఆగస్టు 8, ప్రభాతవార్త :** నియోజకవర్గ పరిధిలోని 33వ డివిజన్, వవెంగళరావు నగర్‌లో సుమారు 20 లక్షల రూపాయిల నిధులతో సిసి రోడ్ల పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ కరణం మంజుల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే రెండు నెలల్లో 33వ డివిజన్ అభివృద్ధికి కోటి రూపాయిలు మంజూరు చేస్తాం అన్నారు. కేవలం ఎన్నికల వరకే రాజకీయాలు ఆ తరువాత కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా రాజకీయ విభేదాలు పక్కన పెట్టి ప్రాంతాల అభివృద్ధికి అందరం ప్రశాంత వాతావరణంలో పనిచేసుకుందామని పిలుపునిచ్చారు. నా లక్ష్యం ఒక్కటే. ఎన్‌డిఎ ప్రభుత్వంలో అందించే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానన్నారు. గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలతో ఆర్థికంగా దివాళా తీసిన ఆంధ్ర రాష్ట్రాన్ని నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గాడిన పెడుతున్నారన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలలో ముఖ్యంగా ప్రజా భాగస్వామ్యం ప్రజల సహకారం అవసరం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జులు మన్నం పెంచలనాయుడు, జలదంకి సుధాకర్, టిపిటి నాయకులు హజరత్ నాయుడు, బిజేపి నాయకులు మండ్ల ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మకూరులో ఇద్దరు మహిళల మధ్య ఘర్షణ

**ఆత్మకూరులో కత్తిపోటుకు గురైన గాయత్రి**
**కత్తిపోటుకు గురై ఆసుపత్రికి చేరిన గాయత్రి**

**ఆత్మకూరు,ఆగస్ట్8,ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణంలోని ఒక అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్న ఇద్దరు మహిళల మధ్య చోటుచేసుకున్న ఘర్షణ కత్తిపోటుకు దారితీసింది. ఈసంఘటన గురువారం జరిగింది. ఆత్మకూరు పట్టణంలో తీవ్ర సంచలనం కలిగించిన ఈసంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి .ఆత్మకూరు పట్టణం అభిరాం ఆసుపత్రి వెనుక జెసిబి నారాయణరెడ్డికి చెందిన సహస్ర అపార్ట్‌మెంట్‌లో 3వ అంతస్తులో నల్లగొండ్ల గ్రామానికి చెందిన లెక్కల వెంకటేశ్వర్లురెడ్డి ఆయన భార్య రాజేశ్వరి, అదే అపార్ట్‌మెంట్‌లో సీతారామశాస్త్రి ఆయన భార్య గాయత్రిలు నివాసముంటున్నారు. అయితే గురువారం రాజేశ్వరి, గాయత్రిల మధ్య చిన్నపాటి ఘర్షణ తలెత్తింది. ఈ ఘర్షణలో ఆగ్రహావేశానికి గురైన రాజేశ్వరి గాయత్రిని కళ్ళలో కారం కొట్టి కూరగాయలు కోసే కత్తితో గాయపరిచింది. దీంతో రక్తగాయాలపాలైన గాయత్రిని హుటాహుటిన ఓ ప్రవేటు వైద్యశాలకు తరలించారు. బాధితుల ద్వారా సమాచారం తెలుసుకున్న ఆత్మకూరు సిఐ వేణు, ఎస్ఐ ముత్యాల రావ్ లు సంఘటనా ప్రాంతానికి చేరుకొని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గాయత్రి నుంచి సంఘటనకు సంబంధించిన వివరాలను పోలీసు అధికారులు తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎస్ఐ ముత్యాల రావ్ మాట్లాడుతూ రాజేశ్వరి, గాయత్రిల మధ్య జరిగిన చిన్నపాటి ఘర్షణ హత్యాయత్నం వరకు దారితీసిందని, ఈసంఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకునేందుకు పూర్తిస్థాయిలో విచారణ జరుపుతున్నామని ఆయన తెలిపారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామన్నారు.





## వైకాపా నేత భూ కుంభకోణంపై సీఐడీ విచారణ చేపట్టండి



**మనుబోలు, ఆగష్టు 8, ప్రభాతవార్త :** మండలంలోని చెరుకుమూడి రెవెన్యూ, కొమ్మలపూడి గ్రామంలో జాతీయ రహదారి పక్కన విలువైన ప్రభుత్వ భూములు కబ్జా చేసి నకిలీ డాక్యుమెంట్లతో పేద రైతులను మోసం చేసిన ఆ గ్రామ వైకాపా నేత చందలూరు శ్రీనివాసులపై సీఐడీ విచారణ చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలని సర్వేపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కూరపాటి విజయరాజు డిమాండ్ చేశారు. గురువారం ఉదయం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ఆ గ్రామ ఎస్సీ, ఎస్టీ రైతులతో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో 14 అసైన్‌మెంట్ కమిటీలు పెట్టి పేదలకు భూములు ఇచ్చారని, ఎక్కడా అసైన్‌మెంట్ కమిటీలో ఈయన పేరు ప్రతిపాదించకుండా చందలూరు శ్రీనివాసులుకు ఎలా భూములు ఇచ్చారని ప్రశ్నించారు. వీఆర్వో, తహశీల్దార్, సంతకాలు పోర్జరీ చేసి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి వెబ్‌ల్యాండ్ ఎక్కించుకుని బ్యాంకుల్లో రుణాలు పొందాడని విజయరాజు వివరించారు. ఎక్కడా రెవెన్యూ రికార్డుల్లో ఈయన పేరు లేదని, ఈయనకు బ్యాంకుల్లో రుణం ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి రైతుల విజ్ఞప్తి మేరకు ఆ భూములను పరిశీలిస్తే ఆయనపై శీనయ్య చేసిన ఆరోపణలను ఖండించారు. ఒక కోటి నుండి రూ. 2కోట్లు విలువ చేసే ఈ భూములపై విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి బినామి శ్రీనివాసులు అక్రమాలను వెలికితీయాలని, ఈయనపై సీఐడీ విచారణకు సిద్ధమా అని నిలదీశారు. ఈ విధంగా రికార్డులు తారుమారు చేసిన వ్యక్తిపై కేసులు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. కిరణ్‌కుమార్‌రెడ్డి శీనయ్య ఇద్దరు ఇద్దరే అని ఆరోపించారు. బేషరతుగా శీనయ్యను అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ కందల పెంచలయ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చినా ఎస్సై అజయ్‌కుమార్, వైకాపా నేతల మాటలే వింటున్నాడని ఆరోపించాడు. ఆ గ్రామంలో ఎస్టీలను శ్రీనివాసులు తిడితే ఫిర్యాదు చేసేంత వరకు ఎలాంటి విచారణ చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో గుండాల రమేష్, కుదురు రఘురామయ్య, కుదురు మస్తానయ్య, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అక్కంపేట విద్యకమిటీ ఎన్నికలు వాయిదా

**మనుబోలు, ఆగష్టు 8, ప్రభాతవార్త :** మండలంలోని అక్కంపేట కి.శే నారపరెడ్డి సీతారామిరెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం విద్య కమిటీ ఎన్నికలు వాయిదా పడ్డాయి. కిరణ్‌కుమార్‌రెడ్డి బలపరిచిన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు జరగకుండా ఆ గ్రామంలో ప్రత్యర్థి వర్గం అడ్డుకున్నారు. ఉదయం నుండి నాటకీయపరిణామాల మధ్య రెండు వర్గాల మధ్య అరుపులు కేకలతో విద్య కమిటీ ఎన్నికలు రసబసగా మారాయి. అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలకు కూడా లేని బందోబస్తు ఇక్కడ విద్యకమిటీ ఎన్నికలకు బందోబస్తు ఏర్పాటు చేయడం గమనార్హం. సీఐ రాంబాబు, మనుబోలు ఎస్సై అజయ్‌కుమార్, పొదలకూరు ఎస్సై, ఇద్దరు హెడ్‌కానిస్టేబుల్, పది మంది పోలీసులు బందోబస్తు నిర్వహించడం ఇక్కడ విద్య కమిటీ ఎన్నికల నిర్వహణ ఉద్రిక్తతకు దారితీసింది. సాయంత్రం 5గంటల సమయంలో ఎన్నికలు నిర్వహించే ఇన్‌ఛార్జీ హెచ్‌ఎం జీవదయామణి కళ్ళుతిరిగి పడిపోవడంతో అంబులెన్స్ వచ్చి ఎన్నికలు వాయిదా వేసినట్లు నిర్ణయం తీసుకున్నారు. ఈ ఎన్నికలు వాయిదా పడటం పట్ల పాఠశాల దాత కాంగ్రెస్ నేత నారపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేసి విద్యాభివృద్ధికి పాటుపడుతున్న తరుణంలో స్కూల్ కమిటీ ఎన్నికలు ఆపేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ ఎన్నికలు ఎప్పుడు జరిగేదనేది ప్రకటించలేదు.

## మడనూరులో ఐదు స్కూళ్లు ఏకగ్రీవం



**మనుబోలు, ఆగష్టు 8, ప్రభాతవార్త :** సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి బలపరిచిన ఆ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు నూనె లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఒక హైస్కూల్, నాలుగు ప్రాథమిక పాఠశాలలు గురువారం విద్యకమిటీ చైర్మన్‌ల ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. హైస్కూల్ విద్యాకమిటీ చైర్మన్‌గా గుమ్మా సురేష్, తురక లావణ్య, ఎంపీపీ స్కూల్ చైర్మన్‌గా తురక శీనయ్య, వైస్ చైర్మన్ గా నల్లబలుపు పుష్ప, ఎస్టీ కాలనీ చైర్మన్‌గా పాలెంపాటి వజ్ర, వైస్ చైర్మన్‌గా శనగల జయలక్ష్మి, బీసీ కాలనీలో చైర్మన్‌గా బైరపోగు ప్రతాప్, వైస్ చైర్మన్‌గా నెల్లూరు రజిత, పంచాయతీలోని పర్లపాడు గ్రామంలో గొలగమూడి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్‌గా గొలగమూడి సుజాత తెలుగుదేశం పార్టీ బలపరిచిన వారు ఎన్నికయ్యారు. ఆ గ్రామ టీడీపీ నాయకులు బీసీ నేత ఉడతా విజయ్‌కుమార్, ఉప సర్పంచ్ చెమిర్తి సుధీర్, తురక తిరుపయ్య, చేనేత సంఘ అధ్యక్షులు కముజుల నాగరాజు(జిన్న), సెక్రటరీ తురక వెంకటేశ్వర్లు, కమిటీ ప్రధాన కార్యదర్శి ఇరగరాజు శ్రీనివాసులు, పార్టీ కార్యదర్శి నవీన్ తదితరులు పాల్గొన్నారు.
మండలంలోని జట్లకొండూరు గ్రామంలో వైకాపా బలపరిచిన రెండు స్కూల్ కమిటీ ఎన్నికలు ఆ గ్రామ ఉప సర్పంచ్ ఆవుల తులసిరామ్ ఆధ్వర్యంలో జరిగాయి. ఎంపీపీఎస్ కొండూరు సత్రంలో చల్లంచర్ల అనిత చైర్మన్‌గా మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించింది. వైస్ చైర్మన్‌గా కోవూరు అపర్ణ, కోఆప్షన్ సభ్యునిగా చెన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఆవుల జగదీష్ యాదవ్‌ను ఎన్నుకున్నారు. అలాగే ప్రాథమిక పాఠశాల హరిజన వాడ స్కూల్‌లో కే.వెంకటరమణమ్మ, వైస్ చైర్మన్ టి.సుబ్బలక్ష్మి, కోఆప్షన్ సభ్యులుగా కే.శ్రీనివాసులు, గుంజి రమేష్‌లను ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఉప సర్పంచ్ ఆవుల తులసిరామ్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు.

## ప్రశాంతంగా పేరెంట్స్ కమీటి ఎన్నికలు



**సీతారామపురం ఆగష్టు 8 ప్రభాతవార్త :** మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్ కమీటి ఎన్నికలు ప్రశాంత వాతవరణంలో ముగిశాయని ఎంఇఒ మస్తాన్‌వలి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మొత్తం 40 పాఠశాలలకు గాను అన్ని పాఠశాలలో ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయని ఎన్నికలలో ఎన్నుకోబడిన చైర్మన్ కమీటి సభ్యుల చేత ఎన్నికల పరిశీలకులు ప్రధానో పాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో బాధ్యత ప్రమాణస్వీకారం చేయించడం జరిగిందని మండలంలోని అన్ని పాఠశాలలో పేరెంట్స్ కమీటి ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించిన పోలీసు శాఖ తీరును అభినందిస్తున్నామని అన్నారు. సీతారామపురంలోని ఆదర్శ పాఠశాల పేరెంట్స్ కమీటి చైర్మన్‌గా నారిశెట్టి అల్లూరయ్య, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల చైర్మన్‌గా తోట ఏడుకొండలు ,మా రంరెడ్డిపల్లి ఆర్‌సిఎం పాఠశాల చైర్మన్‌గా పులి గురవయ్య, ఒగురువాండ్లపల్లి పాఠశాల చైర్మన్‌గా మద్దినేని రంగనాయకులు,పబ్బులేటిపల్లి పాఠశాల చైర్మన్‌గా మద్దినేని రత్తయ్య, తదితరులు వారివారి పరిధిలోని పాఠశాలల చైర్మన్లుగా ఎన్నికైయ్యారు.

## కావలి మున్సిపాలిటిలో కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**కావలి, ఆగస్టు 8 ప్రభాతవార్త :** కావలి మున్సిపాలిటిలో కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కోరుమామిడి సుబ్బరాయుడు డిమాండ్ చేశారు. గురువారం కావలి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ కార్మికుల పెండింగ్ బకాయిలు, వస్తువులు అన్ని వెంటనే అందచేయాలన్నారు. ఔట్‌సోర్సింగ్ పారిశుధ్యకార్మికులకు చెప్పులు, సబ్బులు, నూనె, తదితర వస్తువులు కొన్ని సంవత్సరాలనుంచి ఇవ్వడం లేదన్నారు. వాటిని వెంటనే ఇప్పించాలన్నారు. డైలీవేజ్ కార్మికులకు నాలునెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలన్నారు. కార్మికులను ఇబ్బంది పెట్టడం సరైనపద్ధతి కాదన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లి అంకయ్య, నెల్లూరుజిల్లా కార్యదర్శి గుంజి కిషోర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షుడు ఎండ్లూరి ఆదినారాయణ, కార్యదర్శి తన్నీరు వెంకటేష్, సహాయ కార్యదర్శి ఎండ్లూరి రవి, ఏసుపోగు ప్రభావతి, కార్యవర్గ సభ్యులు కంకణ లక్ష్మమ్మ, రావినూతల వెంకటేశ్వర్లు, గుంజి అంకయ్య, కుంచాల వేణు, పోతిపోగు వెంకటరమణయ్య, తన్నీరు పద్మ తదితరులు పాల్గొన్నారు.

## జీవనశైలి మారింది... క్యాన్సర్ బారినపడే వారి సంఖ్య పెరుగుతుంది!



**కావలి, ఆగస్టు 8 ప్రభాతవార్త :** ప్రస్తుతం మన జీవనశైలి మారడంతో క్యాన్సర్ బారిన పడేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని నెల్లూరు రెడ్‌క్రాస్ క్యాన్సర్ హాస్పిటల్ వైద్యులు టి.లక్ష్మి (గైనకాలజిస్ట్) తెలిపారు. కావలి శ్రీచైతన్య డిగ్రీ కళాశాలలో గురువారం క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రియదర్శిని మహిళ మండలి అధ్యక్షురాలు ఖాదర్‌బి, రహీమ్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ మహ్మద్ అబ్దుల్ అలీం, గుడ్‌మెన్స్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ సోమిశెట్టి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఈ సదస్సు జరిగింది. ఈ సదస్సులో డాక్టర్ టి.లక్ష్మి క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. మనం తినే ఆహార పదార్థాలలో రసాయన పదార్థాలు, రంగులు, కల్తీలు ఉండడం వలన క్యాన్సర్ వ్యాధి ఎక్కువగా వస్తుందన్నారు. పిల్లలు జింక్ ఫుడ్స్ అలవాటు పడుతున్నారని దానివల్లకూడా క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందన్నారు. గుడ్లు, పాలు, తాజాపండ్లు, కూరగాయలు, చేపలు తినడం మంచిదన్నారు. ప్లాస్టిక్ ఎక్కువగా వాడడం వలన, ప్లాస్టిక్ క్యాన్లలో నీళ్లు త్రాగడం వలన కూడా క్యాన్సర్ వస్తుందన్నారు. స్టీలు, సీసాలు, డబ్బాలు వాడడం మంచిదన్నారు. పొగాకు ఏ రూపంలోనైనా క్యాన్సర్‌కు దారితీస్తుందన్నారు. వ్యాయామం చాలా అవసరమన్నారు. ఇంట్లోచేసిన తిండి తినడం ఎంతో మంచిదన్నారు. సంవత్సరంలో ఒకసారి వివాహిత పొట్ట స్కాన్, రొమ్ముస్కాన్, తెల్లమైలు పరీక్ష చేయించుకోవడంవల్ల క్యాన్సర్ లక్షణాలు రాకమునుపే తెలుసుకోవచ్చునన్నారు. ఆరంభదశలో కనుక్కుంటే మంచిదన్నారు. మగవారికి నలభై సంవత్సరాల తర్వాత పొట్టస్కాన్ అవసరమన్నారు. చిన్నపిల్లలకు, ఆడపిల్లలకు, మగపిల్లలకు తొమ్మిదవ సంవత్సరం తర్వాత హెచ్‌పివి టికా వేయించుకోవాలన్నారు. దీనివల్ల గర్భసంచి ముఖద్వారం క్యాన్సర్, అంగం క్యాన్సర్‌లు, కొంతవరకు నోటి క్యాన్సర్‌లు రాకుండా ఆపవచ్చునన్నారు. ఈ జాగ్రత్తలు తీసుకోవడంవల్ల క్యాన్సర్లను నివారించవచ్చునన్నారు. ఈ సదస్సులో పేషెంట్ కౌన్సిలర్ జి.కన్యాకుమారి, సిస్టర్ పి.పద్మజ, చైతన్య డిగ్రీ కళాశాల ఎన్‌యస్‌యస్ ప్రోగ్రాం ఆఫీసర్ సాయితేజ, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యా కమిటీ చైర్మన్‌గా నెల్లూరు మల్లిఖార్జున ఎన్నిక



**ఇందుకూరుపేట, ఆగష్టు 8, ప్రభాతవార్త :** మండలంలోని కొత్తూరు గునపాటి సుబ్బరామిరెడ్డి రుక్మిణమ్మ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన విద్యా కమిటీ ఎన్నికల్లో టీడీపీ మద్దతుదారులు చైర్మన్‌గా నెల్లూరు మల్లిఖార్జున, వైస్ చైర్మన్‌గా పిట్టు మమత ఎన్నికయ్యారు. ప్రత్యర్థుల కంటే ఎక్కువ ఓట్లు లభించడంతో రిటర్నింగ్ అధికారి వీరు ఎన్నికైనట్లు ప్రకటించారు. అదే విధంగా నరసాపురం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ కలిసి ననుమురు సురేఖను తమ మద్దతు ద్వారా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి రావెళ్ల వీరేంద్ర నాయుడు, మునగాల రంగారావు, పేడూరు రామచంద్రయ్య, ఉదయ్ కుమార్, నరసయ్య, బీజేపీ మండల ప్రెసిడెంట్ రాజేందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్య కమిటీ చైర్మన్‌గా అప్పాని లావణ్య



**ఇందుకూరుపేట, ఆగష్టు 8, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలం కుడితిపాలెం గ్రామంలో మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన విద్య కమిటీ చైర్మన్ ఎన్నికల్లో టీడీపీ మద్దతు దారులు చైర్మన్‌గా అప్పాని లావణ్య, వైస్ చైర్మన్‌గా గుమ్మడి హరిబాబుని రిటర్నింగ్ అధికారి వీరు ఎన్నికైనట్లు ప్రకటించారు. ఎన్నికైన అభ్యర్థులు స్కూల్ డవలప్‌మెంట్ విషయంలో మా వంతు కృషి చేస్తామని తెలిపారు. వారి చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో కుడితిపాలెం గ్రామ టీడీపీ నాయకులు అప్పాని శ్రీనివాసులు, మెట్ట శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌కే ఇస్మాయిల్, దొడ్ల మల్లిఖార్జున్, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సంగంలో విద్యాకమీటి ఎన్నికలు ప్రశాంతం



**సంగం ఆగష్టు 8 ప్రభాతవార్త :** సంగం మండలంలో విద్యాకమీటి ఎన్నికలు ప్రశాంతం గా జరిగాయి. ఎస్‌ఐ నాగార్జునరెడ్డి ఎంతో ముందు జాగ్రత్తతో వ్యవహరించి మండలంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూశారు. మండలంలో 48 ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ2 స్కూల్స్,7 హైస్కూల్స్ కాగా అన్ని పాఠశాలలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారులు మల్లయ్య, ఉపాధ్యాయులు ఈ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు కృషి చేశారు. పలు పాఠశాలలో నూతన విద్యాకమీటి చైర్మన్లను శాలువాలతో సన్మానించారు.

## జిల్లా ఎస్పీని కలిసిన గిరిజన సంఘం నాయకులు



**నెల్లూరు రూరల్, ఆగష్టు 8, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా ఎస్పిని కలిసిన గిరిజన సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు, వైసిపి నెల్లూరు జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు పాలకీర్తి రవి, రాష్ట్ర కార్యదర్శి స్వర్ణ జీవన్ ప్రసాద్, చల్ల మాధవి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, జిల్లాలోని గిరిజనుల మీద చాలా అక్రమ కేసులు ఉన్నాయి. వాటిని విచారణ చేసి న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పిని కోరిన రాష్ట్ర కమిటీ సభ్యులు అలాగే ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసులు అన్ని చాలా వరకు పెండింగ్‌లోనే ఉన్నాయి. వాటిని తొరగా పరిష్కారం చేయ్యాలని కోరటం జరిగింది. అలాగే ఎస్సీ, ఎస్టీల మీద చాలావరకు అక్రమంగా రౌడీ షీట్స్, సస్పెన్షన్ సిటులు పెట్టి ఉన్నారు. వాటిని తీసివేయ్యాలని కోరారు. వాటి అన్నిటిని పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఎస్పిని మర్యాదపూర్వకంగా సత్కరించారు.

## ఈ నెల 18 నుంచి 24 వరకు ఆరాధానోత్సవాలు



**వెంకటాచలం ఆగస్టు 8 ప్రభాతవార్త :** ఈ నెల 18 నుంచి 24 వరకు గోలగమూడి భగవాన్ వెంకయ్యస్వామి ఆరాధానోత్సవాలు ఉత్సవాలు నిర్వహిస్తున్న ఈవో బాలసుబ్రహ్మణ్యం తెలిపారు.గురవారం గోలగమూడి అశ్రమ అలయంలో ఆరాధాన ఏర్పాట్లుపై నెల్లూరు ఆర్డీవో మలోల,పంచాయతీ అదికారి సుస్మీత,రవాణా,ఆర్టీసి వేద్య అన్ని శాఖలుదికారులతో సమావేశము నిర్వహించారు. లక్షలాది మంది భక్తులు ఆరాదాన ఉత్సవాలకు రావడంతో అందుకు తగిన ఏర్పాల్లు పూర్తి చేశామన్నారు.తాగునీరు మరుగుదోడ్లు వసతి గృహలు అన్నదాన కేంద్రాలు వాహనాలకు పార్కింగ్ ప్రదేశాలు నెల్లూరు ఆర్టీసి డిపో,అత్మకూరు డిపో నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామన్నారు.భక్తుల భద్రత దృష్ట గట్టి బందోబస్తు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు.ఈకార్యక్రములో రవాణా శాఖ అదికారి పూర్ణచంద్రరావు అన్ని శాఖలుదికారులు పాల్గోన్నారు.

## పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటి అధ్యక్షురాలుగా మేఘమాల



**కావలి రూరల్, ఆగస్టు 8 ప్రభాతవార్త :** కావటి వైకుంఠపురం 35, 38వ వార్డులలో ఉన్న కావలి పురపాలక సంఘ ప్రాథమిక పాఠశాలనందు గురువారం పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటి ఎన్నికలు నిర్వహించడం జరిగింది. ఈ కమిటిలో ఒక్కొక్క తరగతికి ముగ్గురు చొప్పున సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. వీరిలో కలికాయి మేఘమాలను పాఠశాల కమిటి అధ్యక్షురాలుగా, ఎందేటి స్వాతిని ఉపాధ్యక్షురాలుగా, సత్యనారాయణను, రాములును కోఆప్షన్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట శివకుమార్, ఉపాధ్యాయులు ఎలికం సుబ్రహ్మణ్యం, నందనవనం మధుసూధనరావు, ఏకుల భారతి, మద్దిలేటి విజయలక్ష్మి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని నూతనంగా ఎన్నికైన పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటి సభ్యులకు అభినందనలను తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## తాసిల్దార్ ను సన్మానించిన మన్నేటి



**ఉదయగిరి,ఆగష్టు 08,ప్రభాతవార్త:** ఉదయగిరి మండలం తాఇల్దార్ కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తాసిల్దార్ ఎం సుభద్రను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయగిరికి చాలా రోజుల తర్వాత మహిళ శక్తిగా ఎం సుభద్ర తాసిల్దార్ గా రావడం ఉదయగిరి వాసులుగా తమకు చాలా గర్వంగా ఉందని అన్నారు.ఉదయగిరి మండలంలోని రెవెన్యూ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించి రైతులకు ముఖ్యంగా ప్రజలకు సౌకర్యవంతమైన విధివిధానాలను అందజేయాలని తెలిపారు.మెట్ట ప్రాంతమైన ఉదయగిరిని రెవెన్యూ శాఖ అధికారులు పట్టించుకోవాలని అభివృద్ధి దిశగా ఉదయగిరి ముందుకు వెళ్లే విధంగా చర్యలు చేపట్టి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకరావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఓబుల్ రెడ్డి మట్ల రామయ్య లక్ష్మయ్య గట్టుపోయిన కాంతారావు శ్రీ రాములు గంగిరెడ్డి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు నియోజకవర్గంలో సజావుగా విద్యాకమిటీ ఎన్నికలు
## - రెండు మూడు చోట్ల మినహా అన్ని ఏకగ్రీవం





**కందుకూరు, ఆగష్టు 8, ప్రభాతవార్త ;** నియోజకవర్గంలో గురువారం ప్రశాంతంగా విద్యా కమిటీ ఎన్నికలు ముగిశాయి. కందుకూరు పట్టణ మరియు రూరల్, లింగ సముద్రం, వలేటివారిపాలెం, గుడ్లూరు, ఉలవపాడు మండలాల్లో ప్రాథమిక ఉన్నత పాఠశాలలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో , మోడల్ స్కూల్, కస్తూర్భా విద్యాలయాల్లో విద్యా కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా సజావుగా జరిగాయి. నియోజకవర్గంలో ఒకటి రెండు పాఠశాలలో మినహా అన్ని చోట్ల కూటమి మద్దతుదారులు ఎన్నికయ్యారు. శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశానుసారం గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులు, నాయకులు ఈ ఎన్నికల్లో పాల్గొని ప్రశాంతంగా జరిగేలా ఏర్పాట్లు చేశారు. తమ పార్టీ మద్దతుదారులు ఎన్నికవడంతో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉలవపాడు హాస్పిటల్ అభివృద్ధి కమిటీ నియామకం



**కందుకూరు, ఆగష్టు8, ప్రభాతవార్త :** ఉలవపాడులోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి అభివృద్ధి సొసైటీ కమిటీ ఏర్పాటైంది. కమిటీకి చైర్మన్‌తో పాటు అధికారులు నుంచి గురువారం ఆదేశాలయి వచ్చాయి. కమిటీకి చైర్మన్‌గా శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ప్రదమ ప్రాధాన్యత సభ్యులుగా పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వ్యవహరిస్తారు. మిగతా సభ్యులుగా వర్ధినేని శ్రీనివాస్(చాగొల్లు), డాక్టర్ బీవీ పవన్(ఉలవపాడు), సన్నెబోయిన ప్రభావతి(ఉలవపాడు), జి.హరీష్(మెడికల్ ఆఫీసర్), ఎన్.విజయ (ఎంపీడీఓ), బి.విజయమ్మ(పంచాయతీ కార్యదర్శి) ఉంటారు. ఐదేళ్ల పాటు వీరు పదవుల్లో కొనసాగుతారు. ఎమ్మెల్యేను కలిసిన సభ్యులు కమిటీ సభ్యులు వర్ధినేని శ్రీనివాస్, డాక్టర్ పవన్‌తో పాటు మెడికల్ ఆఫీసర్ హరీష్‌లు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సత్వర వైద్య సేవలు అందేలా కమిటీ సభ్యులు కృషి చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు సహాయ సహకారాలతో ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తామని సభ్యులు తెలిపారు.

## విడవలూరు విద్యా కమిటీ చైర్మన్ గా సుబ్రహ్మణ్యం



**విడవలూరు,ఆగష్టు 8,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన జడ్పీ హైస్కూల్ విద్యా కమిటీ చైర్మన్ గా కే సుబ్రహ్మణ్యం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి పట్ల,నిరుపయోగం నిలిచిపోయిన మీని స్టేడియం గురించి తమ వంతు కృషి చేస్తానని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు.అదే విధంగా పాఠశాలకు మెరుగైన వసతులు కోసం స్థానిక ఎమ్మెల్యే సంప్రదించి ఆమె సాహకారంతో పాఠశాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకపోతానని తెలిపారు.అంతకముందు ఆయనకు గ్రామ నాయకులు సాలవాలతో ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మాతూరు శ్రీనివాసులు రెడ్డి,సత్తివోలు సత్యం రెడ్డి,చెముకుల కృష్ణ చైతన్య,సిపిఎం పార్టీ నాయకులు తుళ్లూరు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆముదాలదిన్నె విద్యాకమిటి ఎన్నిక



**కావలి రూరల్, ఆగస్టు 8 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం ఆముదాల దిన్నె ప్రైమరి పాఠశాలనందు ప్రభుత్వ నిబంధనలమేరకు గురువారం పాఠశాల విద్యా కమిటి ఎన్నికలు నిర్వహించడం జరిగింది. విద్యాకమిటి ఛైర్మన్ల ముప్పాల మురళి గౌడ్, వైస్ ఛైర్మన్‌గా ఈగ శ్యామలను ఎన్నుకోవడం జరిగింది. ఛైర్మన్, వైస్ ఛైర్మన్లచేత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రమాణం చేయించడం జరిగింది. ఛైర్మన్, వైస్ ఛైర్మన్లను టిడిపి నాయకులు, గ్రామస్తులు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆముదాలదిన్నె మాజీ గ్రామకమిటి అధ్యక్షుడు ముప్పాల శ్రీనివాసగౌడ్ మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు

**సైదాపురం, ఆగస్టు 8, ప్రభాతవార్త** సైదాపురం మండలంలోని 87పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎంఈఓ దయాకర్‌రావు మాట్లాడుతూ మండలంలో ఉన్న 72 ప్రాథమిక పాఠశాలలు, ఆరు ప్రాథమికోన్నత పాఠశాలు, 9 ఉన్నత పాఠశాలలకు సంబంధించి అన్ని పాఠశాలల్లో ప్రతి తరగతి నుంచి ముగ్గురు సభ్యులను ఎన్నుకోవడమైందని తెలిపారు. వారిలో ఎస్సీ, ఎస్టీ-1, బీసీ, మైనార్టీ-1, ఓపెన్ కేటరి-1 ఉంటారని, ఎన్నికోబడిన సభ్యులు తమలో ఒకరిని చైర్మన్‌గా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. సైదాపురం జిల్లా పరిషత్ హైస్కూల్, రాగనరామాపురం ప్రాథమిక పాఠశాలకు మాత్రమే కోరం లేకపోవడంతో ఎన్నికలు జరగలేదని దయాకరరావు తెలిపారు. అయితే అక్కడక్కడ ఇరు వర్గాలకు సంబంధించి కొంచెం వాదనలు జరిగినప్పటికి రాపూరు సీఐ విజయకృష్ణ ఆధ్వర్యంలో ఎస్సై విజయకుమార్, ఆయన సిబ్బంది ఎటువంటి గొడవలకు తావు లేకుండా చర్యలు తీసుకున్నారు.

## మర్లపూడి పాఠశాలల్లో నూతన కమిటీ



**సైదాపురం, ఆగస్టు 8, ప్రభాతవార్త** మండలంలో జరిగిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల్లో భాగంగా మండల పరిధిలోని మర్లపూడి పంచాయతీ పరిధిలోని ఒక హైస్కూల్, మూడు ప్రైమరీ పాఠశాలల్లో గురు వారం ప్రశాంతంగా ఎన్నిక లు జరిగాయి. ఈ సందర్భంగా హైస్కూల్ కమిటీ చైర్మన్‌గా కావేటి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్‌గా మోడీ అన్నపూర్ణమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే విధంగా మూడు ప్రైమరీ స్కూళ్లకు సంబంధించి చైర్మన్‌లుగా పిరిమిడి వెంకటరమణమ్మ, కట్లా మమత, ఎలికిచర్ల పుల్లయ్య అదే విధంగా వైస్ చైర్మన్‌లుగా పిల్లి ఏడుకొండలు, కట్లా ఏసురత్నం, కుంచం మాధవిలను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా చైర్మన్, వైస్ చైర్మన్‌లను తెలుగుదేశంపార్టీ తిరుపతి ఆర్గనైజింగ్ సెక్రటరీ వరదబండి వెంకటేశ్వర్లురెడ్డి ఆధ్వర్యంలో గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభినందించి సత్కరించారు.

## దేవస్థానానికి ఇన్‌వర్టర్ వితరణ



**బిట్రగుంట. ఆగస్ట్8, ప్రభాతవార్తః** బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవ స్థానానికి బుధవారం కావలి మండలంచలంచర్ల గ్రామ వాస్తవ్యులు తోకల శ్రీనివాసులు దంపతులు 30వేల రూపాయల విలువచేసే ఇన్‌వర్టర్‌ని వితరణగ అందజేసినట్లు ఆలయఇఒ ఎ రాధాకృష్ణ తెలిపారు. దాతలకు ఇఒ కృతజ్ఞతలు తెలిపారు. నేడు కొండబిట్రగుంటలో గరుడసేవ బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీప్రసన్నవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల 9వతేదిన శుక్రవారం గరుడపంచమి సందర్భంగా శ్రీస్వామి వారికి గరుడసేవ ఉత్సవాన్ని దాతల సహకారంతో నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇఒ రాధాకృష్ణ తెలిపారు.

## రెండుచోట్ల మినహా ప్రశాంతంగ జరిగిన ఎస్ఎమ్‌సి ఎన్నికలు



**బిట్రగుంట, ఆగస్ట్8, ప్రభాతవార్తః** బోగోలు మండలంలోని 57పాఠశాలల్లో బుధవారం పాఠశాల యాజమాన్య కమిటి 2024ఎన్నికలు నిర్వహించి నట్లు ఎంఇఒ జయమ్మ తెలిపారు. ఇందులో రెండు చోట్ల మినహా ప్రశాంతంగ ఎన్నికలు జరుగగ సిద్దవరం ఎస్‌టి కాలనీలో కోరంలేక ఎన్నిక వాయిదాపడ్డట్టు ఆమె పేర్కొన్నారు. బోగోలు మైన్, పాతబిట్రగుంట మైన్ ప్రాదమిక పాఠశాలల్లో జరిగిన ఎన్నికలు ఓటింగ్ పద్దతిలో పోటాపోటీగ స్థానిక సంస్థల ఎన్నికల్ని తలపించాయి. ఈరెండు పాఠశాలల ఎన్నికల్లో ఓటుకు నగదును కూడ విచ్చలవిడిగ పంపిణీ జరిగినట్టు ఆరోపణలు వినిపించాయి.

## సర్పంచ్‌లకు కార్యదర్శులకు శిక్షణాతరగతులు



**బిట్రగుంట, ఆగస్ట్8, ప్రభాతవార్తః** బోగోలు మండలపరిషత్ కార్యాలంలో బుదవారం గ్రామ పంచాయతి సర్పంచ్‌లకు మరియు కార్యదర్శులకు మూడు రోజులపాటు జరిగే శిక్షణాతరగతులు ప్రారంభమైనాయి. గ్రామ పంచాయతీల్లో పారిశుద్య, ఘనవ్యర్థాల నిర్వహణ అభివృద్ది ప్రణాళికతయారి తదితర అంశాలపై ఈశిక్షణాతరగతులు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపిడిఒ చేవూరు శ్రీదేవి తెలిపారు. తొలిరోజు జరిగిన శిక్షణాతరగతుల్ని రాష్ట్ర శిక్షణా తరగతుల పరిశీలకురాలు రాజ్యలక్ష్మి తనిఖీచేసి పంచాయతి వ్యవస్థలో సర్పంచ్‌లు, కార్యదర్శుల పాత్రను గూర్చి వివరించారు కార్యాలయ సూపర్‌నెంట్ ఆర్ గోవిందరా వు, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## జలదంకిలో ఎస్ఎమ్‌సి ఎన్నికలు ప్రశాంతం



**జలదంకి, ఆగస్ట్8, ప్రభాతవార్తః** జలదంకి మండలంలో బుధవారం నిర్వహించిన పాఠశాల విద్యాకమిటి ఎన్నికలు ప్రశాంతంగ జరిగినట్లు మండల విద్యాశాఖాధికారులు ఎం శ్రీధర్, సిహెచ్ నాగేశ్వంరావులు తెలిపారు. మొత్తం 59పాఠశాలలకు ఎన్నికలు జరుగగ ఒక్క రామవరప్పాడుపాఠశాలలో కోరంలేక వాయిదావేసినట్లు చెప్పారు. మిగత 58 పాఠశాలల్లో కొన్ని ఏకగ్రీవం కాగ మరికొన్నింటిలో పోటీ ద్వార చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఎన్నుకున్నట్లు వారు తెలియజేశారు. అన్ని పాఠశాలలకు పరిశీలకులను ఏర్పాటుచేసి వారి పర్యవేక్షణలో ఇవి చేపట్టినట్లు వారు వివరించారు.

## ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై మరింత అవగాహన



**కోవూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త** : కోవూరు మండలానికి సంబంధించి అన్ని పంచాయతీలకు గానూ 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కానున్న నేపథ్యంలో వీటి వినియోగంపై సంబంధిత గ్రామ సర్పంచ్‌లు , పంచాయతీ కార్యదర్శులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాల్సి న అవసరం ఉందని ఎంపీడీవో శ్రీరామాంజనేయులు అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఆర్థిక సంఘం నిధులపై సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు , ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు శిక్షణా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా ఈ నిధులతో గ్రామ పంచాయతీ పరిధిలో మంచినీటి, తాగునీటి సరఫరా కోసం అవసరమైన చోట్ల పైప్‌లైన్ల విస్తరణ, డైరెక్ట్ పంపింగ్ ద్వారా ప్రజలకు తాగునీటిని అందజేయడం, కుళాయిల ప్రాంతాల్లో లీకేజీలు లేకుండా అరికట్టడం, ముఖ్యంగా గ్రామ పంచాయతీ పరిధిలోని పీడబ్ల్యూఎస్ మోటర్ల నిర్వహణకు ఆపరేటర్లకు బదులుగా మోటర్లకు టైమర్స్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా పెద్ద కాలువలకు అనుసంధానం చేస్తూ చర్యలు తీసుకోవడం, ప్రతి వీధి చివరలో ఏదోక ప్రాంతంలో డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయడం, ప్రతి రోజూ ఉదయం ఈ చెత్త సేకరణకు గ్రీన్ అంబాసిడర్‌ను ఏర్పాటు చేసుకోవడం వంటి కార్యక్రమాలను చేపట్టాల్సి ఉంది. అవసరమైన పంచాయతీల్లో నూతనంగా పారిశుధ్య వాహనాలను కూడా కొనుగోలు చేయవచ్చు . ఈవోపీఆర్డీ నాగూర్‌వలి వీడియో ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## చేజర్లలలో విద్యాకమిటి ఎన్నికలు ఏకగ్రీవం



**చేజర్ల ఆగస్టు 8 ప్రభాతవార్త** చేజర్ల మండలంలోని 46 ప్రాథమిక పాఠశాలలు, 6 ప్రాథమి కోన్నత పాఠశాలలు, 6 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల లో విద్యాకమిటి ఎన్నికలు ఏకగ్రీవం అయినట్లు మండల విద్యాశాఖాధికారులు గురువారం తెలిపారు. ఎంఇఒలు జి.శ్రీనివాసులు, బి.సి మస్తానయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా మొత్తం పాఠశాల యాజమాన్యం కమీటి సభ్యులు 851 మంది ఎంపికైనట్లు తెలిపారు, చైర్మన్లు 59 మంది, వైఎస్ చైర్మన్ల్ 59 ఏకగ్రీవంగా విద్యార్థుల తల్లి దండ్రులు ఎన్నుకున్నట్లు తెలిపారు. తూర్పు కంభం పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైర్మన్ తాటి కుంట శ్రీహరి, వైఎస్ చైర్మన్ ఎన్.సంపూర్ణను విద్యార్థుల తల్లిదండ్రులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే చేజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చైర్మన్ తిక్కవరపు బుజ్జమ్మ, వైస్ చైర్మన్ రావి మస్తాన్‌రెడ్డిని విద్యార్థుల తల్లిదండ్రులు ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. నాగుల వెలటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యాకమీటి చైర్మన్ నూతేటి మధుసూదన్, వైస్ చైర్మన్‌గా పోలిపోగు సుజాతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కొలపనాయుడుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో చైర్మన్‌గా అచ్చాల కవిత, వైస్ చైర్మన్ పత్తిపాటి వినోద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మాముడు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో విద్యాకమీటి చైర్మన్ అల్లంపాటి అనీత వైస్ చైర్మన్ మామూడురు ప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా ఏకగ్రీవం అయ్యేందుకు ఆయా గ్రామాల తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపిపి అన్నలూరు శ్రీనివాసులునాయుడు, కొమ్మి రమేష్‌నాయుడు, నెలకొండశ్రీనివాసులు, చపిడి వెంకటేశ్వర్లు, టిడిపి మండల అధ్యక్షులు రావి లక్ష్మీనరసారెడ్డి, గోదళ్ల వీరరాఘవరెడ్డి, రావి కృష్ణారెడ్డి, రావి ప్రసాద్‌రెడ్డి, అచ్చాల నారాయణరెడ్డి, అచ్చాల సుబ్బారెడ్డి, వేలూరు కేశవ్ చౌదరి, టిడిపి నాయకులు ఆధ్వర్యంలోప్రశాంతంగా జరిగాయి.

## దామరమడుగు ఉర్దూ పాఠశాలలో హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రాం



**బుచ్చి ఆగస్టు 8 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలం దామరమడుగులో హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు. గ్రామంలోని ఉర్దూస్కూల్లో పోలిరెడ్డిపల్లి ఉర్దూ పాఠశాలలో పనిచేస్తున్నటువంటి సిహెచ్ఇ ఉమామహేశ్వరరావు స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీషు మాస్టర్ హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహిం చారు. పిల్లలకు వ్యాధుల నివారణలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈకార్యక్రమంలో ఉమామహేశ్వరరావు మాట్లాడుతు చిన్నతనం నుండే వ్యాధుల నివారణపై సరైనటువంటి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని సూచించారు. అలాగే పరిసరాల పరిశుభ్రత పట్ల కూడా శ్రద్ద చూపాలని ఆయన సూచించారు. మెడికల్ సూపర్‌వైజర్ పిబిఏఎస్ఎం రాజేశ్వరమ్మ, సిహెచ్ సి రాజమణి, ఆశావర్కర్ బేబి లత తదితరులు పాల్గోన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య





**కావలి, ఆగస్టు 8 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గంలో గురువారం జరిగిన పలు వివాహ వేడుల్లో కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదిం చా రు. పట్టణంలోని దొడ్ల మనోహర్ - నారాయణ కళ్యాణ మండపంలో ఏలూరు వెంకట క్రిష్ణయ్య, హజరత్తమ్మ దంపతుల కుమారుడు తరుణ్ కుమార్ వివాహ వేడుకల్లో పాల్గొన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే షాదీమందిర్‌లో జరిగిన చీకటి బాబురావు, కేశమ్మ దంపతుల కుమారుడు కళ్యాణ్ వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అలాగే, కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామంలో జరిగిన మేదరమిట్ల శ్రీనివాసులురెడ్డి, వాసంతి దంపతుల కుమారుడు భానుప్రతాప్‌రెడ్డి గంధపునలుగు వేడుకల్లో ఎమ్మెల్యే కావ్యక్రిష్ణారెడ్డి పాల్గొని ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నేతలు పాల్గొన్నారు.

## వివేకానంద పార్క్‌లో అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, ఆగస్టు 8 ప్రభాతవార్త** కావలి పట్టణ 8,9 వార్డుల్లోని స్వామి వివేకానంద మున్సిపల్ పార్క్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి గురువారం పరిశీలించారు. ఎమ్మెల్యే రాకతో స్థానిక నాయకులు స్వాగతం పలికారు. అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేసి ఈ ప్రాంత ప్రజలకు పార్క్ ఆహ్లాదంగా, ఆనందంగా ఉండేలా చూడాలన్నారు. చిన్నపిల్లలు ఆటలు ఆడుకునేందుకు వీలుగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలు సాయంత్రం వేళల్లో హాయిగా కూర్చుని ఆనందం పొందేలా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఎమ్మెల్యే వెంట టిడిపి పట్టణ మహిళ అద్యక్షురాలు అర్షియాబేగం, నాయకులు, ముస్లిం మైనార్టి నాయకులు పాల్గొన్నారు.

## గురుకులపాఠశాల అభివృద్ధికి కృషి చేయాలి : సూరా భాస్కర్‌రెడ్డి



**ఆత్మకూరు, ఆగస్ట్8, ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణంలోని గురుకులపాఠశాలకు సంబంధించి గురువారం పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈఎన్నికల్లో స్కూల్ చైర్మెన్‌గా యు.బాలకృష్ణ, వైస్‌చైర్మెన్‌గా సి.హెచ్.శారదను పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నుకు న్నారు. నూతనంగా ఎన్నికైన బాలకృష్ణ, శారదలను 20వ వార్డు కౌన్సిలర్ , పట్టణ టిడిపి నాయకులు సూరా భాస్కర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన చైర్మెన్, వైస్‌చైర్మెన్‌లు ఆత్మకూరు గురుకులపాఠశాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పాఠశాలలో మౌళిక సదుపాయాల కల్పనకు, విద్యాబోధన మెరుగుపరిచేందుకు శ్రమించాలన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల సహ కారంతో పాఠశాలలో ఉత్తీర్ణతా శాతాన్ని గణనీయంగా పెంచాలని భాస్కర్‌రెడ్డి కోరారు. తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావ్, స్థానికనాయకులు పులిగొర్ల వెంకటసుబ్బయ్య, నాగరాజు, చిన్న, దయాకర్, పీఠశాల ప్రిన్స్‌పాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 52 పాఠశాలల్లో ఏకగ్రీవంగా ఎన్నికలు

**మనుబోలు, ఆగస్టు 8, ప్రభాతవార్త** మండలంలో 52 ప్రభుత్వపాఠశాలల్లో గురువారం విద్యకమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. మనుబోలు బాలుర హైస్కూల్ చైర్మన్‌గా బండికట్టు రవి, ఉపాధ్యక్షులుగా మమత, కోఆప్షన్ సభ్యులుగా కలికి రమేష్‌రెడ్డి, రావుల జితేంద్ర, ఎక్స్ అఫిషియో మెంబర్‌గా చింతల వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే గర్ల్స్ హైస్కూల్‌లో చైర్మన్‌గా దాసరి మాధవి, వైస్ చైర్మన్‌గా బాగ్యలక్ష్మీ, కోఆప్షన్ మెంబరుగా చల్లగిరి ప్రసాద్, పట్నం వీరప్రతాప్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ప్రశాంతంగా పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు

**అనుమసముద్రంపేట, ఆగస్ట్8, ప్రభాతవార్త :** మండలంలో గురువారం జరిగిన పాఠశాల యాజ మాన్య కమిటీల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు. ఏఎస్‌పేట మండలంలో ప్రాథమిక పాఠశాలలు 42, ప్రాథమికోన్నత పాఠశాలలు 3, ఉన్నతపాఠశాలలు 9 కలిపి మొత్తం మండలంలో 54పాఠశాలలు ఉన్నాయని అన్ని పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు నిర్వహించినట్లు ఎంఇఒజ్యోతి , ఎంఇఒ -2డి సాయిప్రసాద్ తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి మండలంలోని అన్ని పాఠశాలలందు ఉదయం 7గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు పాఠశాల యాజమాన్యకమిటీ సభ్యులు ఎన్నికల నిర్వహించడం జరిగిందన్నారు. మధ్యాహ్నం 1గంటకు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మెబన్, వైస్‌చైర్మెన్‌ల ఎన్నిక చేపట్టామన్నారు. గుంపర్లపాడు హైస్కూల్లో ఎన్నికల సందర్భంగా నువ్వా నేనా అన్నట్లు ఉండడంతో ప్రత్యేకంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆపాఠశాలలో కూడా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయన్నారు. మండలంలోని కావలి యడవల్లి హైస్కూల్ చైర్మెణ్‌గా జల్లి పాండురంగారావ్, వైస్‌చైర్మెన్‌గా దేగా లావణ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు. అలాగే ఏలూరు మాల్యాద్రినాయుడు, రాయం వెంకటేశ్వర్లును కోఆప్షన్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చిరమన హైస్కూల్‌కమిటీ చైర్మెన్‌గా కంచర్ల శ్రీధర్‌నాయుడు, వైస్‌చైర్మెన్‌గా నరమల రాధమ్మలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏఎస్‌పేట జెడ్పిహైస్కూల్ చైర్మెన్‌గా షేక్ ఇంతియాజ్, వైస్‌చైర్మెన్‌గా లాలం అమృత, గుంపర్లపాడు హైస్కూల్‌కమిటీ చైర్మెన్‌గా షేక్ నాయబ్‌రసూల్, ఏపిమోడల్‌హైస్కూల్ చైర్మెన్‌గా షేక్ యూసఫ్ ఎని న్నకయ్యారు. కావలియడవల్లి గ్రామంలోని మూడు పాఠశాలల్లో ఏలూరు మాల్యాద్రినాయుడు బలపరిచిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీ యసంఘట నలు జరుగకుండా ఎన్నికల ప్రక్రియ పూర్తికావడంతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు.

## మందుల వాడకంలో నిర్లక్ష్యం తగదు



**కోవూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త** : దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న వారు మందుల వాడకంలో నిర్లక్ష్యం చూపకుండా క్రమం తప్పకుండా వాడుకోవాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిరంజన్ తెలిపారు. కోవూరు పంచాయతీ పరిదిలోని సచివాలయం-3లో గురువారం ఎఫ్ఈసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని సమపాళ్లలో తీసుకోవాలన్నారు. గర్భవతులు పుట్టిన బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు అందించడం వలన చిన్నారుల్లో వ్యాధి నిరోధక శక్తి ఘననీయంగా పెరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తల్లులు తల్లిపాల విశిష్టతను పూర్తిస్థాయిలో తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రోగుల ఇంటికి వెళ్లి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

## తహశిల్దార్‌కు జనసేన మహిళా నేత సత్కారం



**రాపూరు, ఆగష్టు8ప్రభాతవార్త** రాపూరు మండల నూతన తహశిల్దార్ యం. శ్యామసుందర్ రాజును గురువారం జనసేన వీరమహిళకొండాపురం కస్తూరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె తహశిల్దార్‌కు శాలువా కప్పి పూలమాలవేసి సత్కరించారు. మండలంలో అనేక భూ సమస్యలు పెండింగ్‌లో వున్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించేవిధంగా సిబ్బందికి సూచించాలని కోరారు. ఈమె వెంట టిడిపి మహిళా నాయకురాలు వెంకటరమణమ్మ తదితరులువున్నారు. తహశిల్దార్‌ను యంఆర్‌పిఎస్ రాపూరు, కలు వాయి, సైదాపురం మండలాల ఇన్‌చార్జ్ చింతగుంట అంకయ్య కలిసి శాలువాతో సత్కరించారు. రాపూరు పంచాయితీలోని మద్దెలమడుగు సెంటర్‌లో వున్న 1056.2 సర్వే నెంబర్‌భూమికి సంబంధించి సమగ్ర సమాచారం కోరకు ఆయన సమాచార హక్కు చట్టం కింద ఈ సందర్బంగా ధరఖాస్తుచేశారు. ఇటీవల దక్కిలి గురుకుల పాఠశాలలో మృతి చెందిన అడసనపల్లి సరీనా కుటుంబానికి 2 ఎకరాల సాగు భూమి, ఇంటి ప్లాటు మంజూరు చేయాలని తహశిల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో యంఆర్‌పిస్ రాపూరు మండల నూతన కమిటీ సభ్యులు వున్నారు.

## రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్‌పై సర్పంచలకు శిక్షణ



**రాపూరు, ఆగష్టు8ప్రభాతవార్త** రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ కార్యక్రమంపై మూడు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని గురువారం రాపూరుమండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో గ్రామ సర్పంచ్‌ల కు, కార్యదర్శులకు నిర్వ హించారు. ఈ సందర్బంగాఇన్‌చార్జ్ మండల విస్తరణాధికారి శ్రీనివాసులు పంచాయితీలలో పారిశుద్యం, ఘన వ్యర్ధాల నిర్వహణలో గ్రామ పంచాయితీల పాత్రపై అవగాహన కల్పించారు. చెత్త సేకరణ, పొడి చెత్త వేరు చేయుట, వర్మీ కంపోస్టు తయారి మరియు మార్కెటింగ్‌చేయుటలో పోదుపు సభ్యుల భాగస్వామ్యం, ప్రజల భాగస్వామ్యం, గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళిక, థీమాటికల్‌జి.పి.డి.పి తయారి విధానము, గ్రామ పంచాయితీలకు వివిధ కేంద్ర, రాష్ట ప్రభుత్వ పధకాలు ద్వారా అర్ధిక వనరులలభ్యత తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ సుమన్, కార్యలయం సీనియర్‌సహాయకుడు పి.చంద్రశేఖర్, జూనియర్ సహాయకురాలు ఉదయిని, పలువురు గ్రామ సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు వున్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థులచే సిద్ధవరంలో పశువైద్య శిబిరం



**సిద్ధవరం(రాపూరు), ఆగష్టు8ప్రభాతవార్త** మండలంలోని సిద్ధవరం గ్రామంలో శ్రీ వెంకటేశ్వరా పశుసంవర్ధక పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులచేగురువారం పశువైద్య శిబిరం నిర్వహించారు. 2022 బ్యాచ్ డిప్లొమో విద్యార్థుల ఇంర్నిషిప్ కార్యక్రమంలో బాగంగాఎన్.ఎస్.ఎస్ స్పెషల్ క్యాంపులు 8వ తేది నుండి 16వ తేది వరకు మండలంలో నిర్వహిస్తున్నారు. ఇందులోలోబాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిద్ధవరంలో పశువులకు గోంతు వాపు వ్యాధి టీకాలు, సాధారణ వ్యాధులకు చికి త్స గోర్రెలకు నట్టల నివారణా మందులు పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్‌యం.శ్రీహరి, సంక్రాంతిపల్లి పశువైద్యులు డాక్టర్ సుప్రజ, డాక్టర్ రాజేష్, సిబ్బంది విశాలి, పెంచల రెడ్డి, గ్రామ సర్పంచ్ పెంచలయ్య, మనోహర్ రెడ్డి తదితరులున్నారు.

## రాపూరు మండలంలో ప్రశాంతంగా ఎస్.యం.సీ ఎన్నికలు



**రాపూరు, ఆగష్టు8ప్రభాతవార్త** రాపూరు మండలంలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు గురువారం ప్రశాంతంగా జరిగినట్లు మండల విద్యాశాఖాధికారి గుండవోలు శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని 2 గురుకుల పాఠశాలలు,7 ఉన్నత పాఠశాలలు,,7 ప్రాధమికోన్నత పాఠశాలలు, 62 ప్రాధమిక పాఠశాలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పర్యవేక్షణలోఈ స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు తల్లితండ్రుల సమక్షంలో నిర్వహించారు. మండలంలోని అన్ని పాఠశాలలోకూడా తెలుగుదేశం పార్టీ సానుభూతి పరులే ఎస్.యం.సీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లుగా ఎంపికైనారు. రాపూరు నార్త్‌పాఠశాలలో జనసేన పార్టీ సానుభూతిపరులు ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌గా ఎన్నికైనట్లు జనసన నాయకురాలు కొండాపురం కస్తూరి తెలిపారు. మండల విద్యాశాఖాధికారులు గుండవోలు శ్రీనివాసులు, జిలానీ భాషా ఎన్నికలలో ఎటువంటి వివాధాలకు తావులేకుండా మండలంలోని అన్ని పాఠశాలల ఎన్నికలను పర్యవేక్షించారు. పాఠశాల మేనేజ్‌మెంట్‌కమిటి ఎన్నికలలో పార్టీ సానుభూతి పరులు గెలుపొందేలా టిడిపి మండల పార్టీ ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వరరెడ్డి, నాయకులు నువ్వుల శివరామకృష్ణ, కోండ్లపూడి రాఘవ రెడ్డి, ప్రసాద్‌నాయుడు, ఎందోటి కోటి నాయుడు, పచ్చిగళ్ళ రత్నం, నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, పలువురు టిడిపి గ్రామ నాయకులు ఎన్నికల పక్రియను పర్యవేక్షించారు.

## మర్రిపాడులో ప్రశాంతంగా ఎస్ఎంసి ఎన్నికలు



**మర్రిపాడు, ఆగస్ట8, ప్రభాతవార్త** : మర్రిపాడు మండలంలో గురువారం పాఠశాలల ఎస్ఎంసి కమిటీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. మండల పరిధిలోని 89పాఠశాలలకు గాను 87పాఠశాలల్లో ఎస్ఎంసి కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయని మండల విద్యాశాఖాధికారి-2 ధనలక్ష్మి తెలిపారు. పల్లవోలు ప్రాథమిక పాఠశాలలో కోరం లేక ఎన్నిక వాయిదా పడిందన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఎస్ఐ విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో పోలీసుబందోబస్తు ఏర్పాటు చేసి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా కృషి చేశామన్నారు. మండల పరిధిలోని నందవరం మోడల్ స్కూల్ ,కెజిబి విద్యాలయం, అన్ని పాఠశాలల్లో విద్యాకమిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.

## సర్పంచ్‌లు గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకోవాలి



**మర్రిపాడు, ఆగస్ట8, ప్రభాతవార్త** : గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు గ్రామాభివృద్ధికి సంబంధించి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించుకోవాలని ఎంపిడిఒ ఎం.మనోహర్‌రాజు పేర్కొన్నారు. గురువారం మర్రిపాడు మండల పరిషత్ సమావేశ మందిరంలో పంచాయతీ సర్పంచ్‌లకు , కార్యదర్శులకు 3రోజులు జరిగే శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామాల్లో శానిటేషన్, జలజీవన్‌మిషన్, పంచాయతీ అభివృద్ధికి సంబంధించి ప్రణాళికలను రూపొందించుకునే విధాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పంచాయతీ పాలకవర్గాలను సమన్వయం చేసుకొని ప్రభుత్వ నిబంధనల మేరకు గ్రామసభలు నిర్వహించి మౌళిక వసతుల కల్పనకు, సమస్యలు తలెత్తకుండా చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. మొదటిరోజు శిక్షణా తరగతులకు 18పంచాయతీల సర్పంచ్‌లు హాజరయ్యారు. ఈకార్యక్రమంలో ఇఒపిఆర్‌డి మస్తాన్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రేబాల హైస్కూల్ యాజమాన్య కమీటి ఏకగ్రీవం



**బుచ్చి ఆగస్టు 8 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల పిఆర్ఎం జడ్‌పి హైస్కూల్‌లో జరిగిన ఎస్ఎంసి ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. చైర్మన్‌గా ఎంద్రపాటి హరిబాబు, వైస్ చైర్మన్‌గా కోట్టే రాజ్యలక్ష్మిని ఎన్నిక చేయడం జరిగింది. ఏకగ్రీవంగా ఎన్నికయిన చైర్మన్‌ను,వైఎస్ చైర్మన్‌ను నాయకులు ఏటూరు శివరామకృష్ణారెడ్డి,సర్పంచ్ లఘంతోటి బాగ్యలక్ష్మీ,ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, లఘంతోటి మస్తానయ్య శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంఇఒ దిలీప్‌కుమార్, నాయకులు,ఉపాధ్యాయులు,గ్రామస్తులు పాల్గోన్నారు.

## రామ్మూర్తిపేట మున్సిపల్ యస్‌యంసి ఛైర్మన్‌గా మౌనిక ఎన్నిక



**కావలి రూరల్, ఆగస్టు 8 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న యస్‌యంసి ఎన్నికల్లో భాగంగా కావలి పట్టణం రామ్మూర్తిపేట మున్సిపల్ పాఠశాల నందు గురువారం స్కూల్ మేనేజ్‌మెంట్ కమిట్ ఎన్నికలు పాఠశాల ప్రధానో పాధ్యా యులు ఎవి.కిషోర్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించడం జరిగింది. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటి ఛైర్మన్‌గా కె.మౌనికను ఎన్నుకోవడం జరిగింది. ఆరుగురు ఎక్స్ అఫిషియ సభ్యులను మరియు ఇద్దరు కోఆప్షన్ సభ్యులను నామినేట్ చేయడం జరిగింది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎవి.కిషోర్ ఛైర్మన్ కె.మౌనికచేత ప్రమాణం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి 14వ వార్డు టిడిపి ఇన్‌చార్జి దావులూరు దేవకుమార్, హరినారపరెడ్డి, ఉపాధ్యాయులు కె.రాజ్యలక్ష్మి, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## మోర్లవారిపాలెం పాఠశాల విద్యాకమిటి ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌ల ఏకగ్రీవ ఎన్నిక



**కావలిరూరల్, ఆగస్టు 8 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయితి మోర్లవారిపాలెం పాఠశాల విద్యాకమిటి ఎన్నిక కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకటక్రిష్ణారెడ్డి ఆశీస్సులతో విద్యాకమిటి ఛైర్మన్‌గా చిలక వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మన్‌గా ఎందేటి ఉమను గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల చేత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా తుమ్మలపెంట పంచాయితి తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి మోర్ల సురేష్‌గౌడ్ (యంయస్ గౌడ్) ఛైర్మన్ మరియు వైస్ ఛైర్మన్‌లను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జంపాని వెంకయ్య, తాతా రఘురామయ్య, చెలికల వెంకటేశ్వర్లు, మోర్ల జయరామయ్య, మోర్ల కిషోర్, మోర్ల అశోక్, ముక్కు ఓబులు, జంపాని బాలమురళి, తదితరులు పాల్గొన్నారు.

## బిట్రగుంట రైల్వే అభివృద్ధికి పెద్దపీట వేయాలి
## రైల్వే డిఆర్‌యంను కలిసిన బిజెపినేత కందుకూరి



**కావలి, ఆగస్టు 8 ప్రభాతవార్త :** కావలి నియోజకవర్గంలోని బిట్రగుంట రైల్వే అభివృద్ధికి పెద్దపీట వేయాలని బిజెపి రాష్ట్ర సంయుక్త కోశాధికారి కందుకూరి వెంకట సత్యనారాయణ కోరారు. గురువారం విజయవాడలోని రైల్వే డిఆర్‌యం నరేంద్రపాటిల్‌ను బిజెపినేత కందుకూరి కలిసారు. బిట్రగుంట అభివృద్ధికి సంబంధించిన వాటిపై సుదీర్ఘంగా చర్చించారు. బిట్రగుంటలో ఉన్న తొమ్మిదివందల ఎకరాల భూమిని ఎలా ఉపయోగించుకోవాలి అన్న విషయాలపై మాట్లాడారు. బిట్రగుంటలో రైల్వేకు సంబంధించిన కోచ్ ఫ్యాక్టరీ, మెట్రో పోస్ట్ ఫ్యాక్టరి, వ్యాగిన్ మ్యాన్ ఫ్యాక్చరింగ్ యూనిట్, వీల్ అండ్ ఎక్సెల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు అవకాశాలు ఉన్నాయన్నారు. దీంట్లో ప్రైవేటు అండ్ పబ్లిక్ పద్దతిలో కూడా పై ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకోవచ్చునన్నారు. రైల్వేమంత్రి అనుమతితో ఏ ప్లాంట్‌నైనా ఇక్కడ ఏర్పాటు చేసుకోవచ్చునన్నారు. బిట్రగుంట రైల్వే అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అలాగే కావలి రైల్వేస్టేషన్‌లోని లిఫ్టగురించి మాట్లాడారు. కాంట్రాక్టర్ కోర్టుకు వెళ్లినందున లిఫ్ట ఆలస్యమైందన్నారు. కావలి రైల్వేస్టేషన్‌లో ఆరునెలల లోపల మూడు లిఫ్ట్‌లు ప్రారంభిస్తామని డిఆర్‌యం నరేంద్ర తెలిపారన్నారు. కాంట్రాక్టర్లతో కూడా మాట్లాడడం జరిగిందని తెలిపారన్నారు. మూడు లిఫ్ట్‌లు ప్రారంభోత్సవంపై కందుకూరి ధన్యవాదాలు తెలిపారు.

## చాగణం జడ్పీహైస్కూల్‌లో నూతన కమిటీ



**సైదాపురం, ఆగష్టు 8, ప్రభాతవార్త :** మండలంలో జరిగిన పాఠశాల యాజమాన్యం కమిటీలో భాగంగా చాగణం గ్రామంలోని జడ్పీ హైస్కూల్ జరిగిన ఎస్ఎంసీ ఎన్నికలకు సంబంధించి నూతనంగా పాఠశాల విద్యాకమిటీ చైర్మన్‌గా దేవుళ్ళ లక్ష్మీని, వైస్ చైర్మన్‌గా భట్టా వెంకటేశ్వర్లను ఏకగ్రీవంగా నూతన కమిటీగా ఎన్నుకున్నారు. దీంతో టీడీపీ సీనియర్ నాయకులు కందాటి జయరాఘవరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు నూతన కమిటీకి అభినందనలు తెలియజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కందాటి రాఘవేంద్రరెడ్డి, గ్రామ టీడీపీ అధ్యక్షుడు కందాటి దయాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సిద్దయ్య, మాజీ ఉప సర్పంచ్ సుబ్బరామయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వేగూరు పంచాయతీలో ఎస్ఎంసీ కమిటీలు ఏకగ్రీవం



**వేగూరు(కోవూరు),ఆగస్టు 8 ప్రభాతవార్త :** కోవూరు మండలం వేగూరు గ్రామ పంచాయతీ పరిధిలోని ఉన్నత పాఠశాల 1, 5 ప్రాథమిక పాఠశాలల్లో గురువారం జరిగిన ఎస్ఎంసీ కమిటీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఏకగ్రీవంగా జరిగాయి. గ్రామ సర్పంచ్ కె. అమరావతి, టీడీపీ సీనియర్ నాయకులు వేగూరు సుబ్బానాయుడు, కె. శ్రీనివాసులు.. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచనల మేరకు ఎన్నికలు అన్నీ ఏకగ్రీవం అయ్యేలా ప్రత్యేక దృష్టి సారించారు. ఇందుకు తల్లిదండ్రులు వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. వేగూరు ఉన్న పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్‌గా బి. నాగేశ్వరరావు, వైస్ చైర్మన్‌గా కరేటి యామినిలు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.

## తహసీల్దార్‌ను అభినందించిన టీడీపీ నేతలు



**కోవూరు,ఆగస్టు 8 ప్రభాతవార్త :** కోవూరు తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నిర్మలానంద బాబాను గురువారం కార్యాలయంలో వేగూరు గ్రామ సర్పంచ్ కె. అమరావతి కలిసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వేగూరు గ్రామానికి సంబంధించిన పలు విషయాలను తహీసీల్దార్‌తో చర్చించారు. ఈ కార్యక్రమంలో వేగూరు గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు వేగూరు సుబ్బానాయుడు, కరేటి శ్రీనివాసులు, గుత్తికొండ వెంకయ్యలు ఉన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణ ఫిర్యాదుపై స్పందన



**నెల్లూరు కార్పొరేషన్,ఆగష్టు 8, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని స్థానిక హరనాథపురం మొదటి వీధిలో పేరుకపోయిన చెత్త వ్యర్థాల ఫోటోలను సోషల్ మీడియాలో గురువారం ఉదయం గమనించిన కమిషనర్ సూర్య తేజ,సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్యను ఆదేశించారు.డాక్టర్ పర్యవేక్షణలో ప్రత్యేక శానిటేషన్ బృందం ద్వారా పరిసర ప్రాంతాలలోని అన్ని వీధుల్లో పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టి పరిసరాలను శుభ్రం చేయించారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్వైజర్లు,ఇన్స్పెక్టర్లు,సచివాలయం శానిటేషన్ కార్యదర్శులు,శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రహ్మదేవం పంచాయితీలోని విద్యా కమిటీల చైర్మన్‌లను అభినందించిన కొత్తపల్లి రమేష్ శర్మ



**ముత్తుకూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త :** మండలంలోని బ్రహ్మదేవం పంచాయితీలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికలు గురువారం జరిగాయి. ఈ కమిటీ ఎన్నికల్లో ప్రాథమిక పాఠశాలు 11 ప్రాథమిక కొనాత పాఠశాల 1 ప్రాథమిక ఉన్నత పాఠశాల 1కి ఎన్నికలు జరిగాయి. తిరుపతి పార్లమెంట్ గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి రమేష్ శర్మ దగ్గరుండి కమిటీ ఎన్నికలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తిరుపతి పార్లమెంట్ గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి రమేష్ శర్మ మాట్లాడుతూ సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ సహకారంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. వైసిపి ప్రభుత్వంలో పాఠశాల పరిస్థితి దీనంగా ఉందని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. ప్రైవేట్ పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాల పనిచేస్తున్నాయని ఆయన అన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని వాళ్ల ఉన్నత స్థాయికి ఎదిగితే మనకు ఎంతో సంతోషంగా ఉంటుందని ఆయన అన్నారు. చిన్నతనం నుండి కష్టపడి చదువుకుంటేనే భవిష్యత్తులో ఉన్నతస్థాయికి వెళ్లి సమాజ సేవ చేయవచ్చని అని తెలిపారు. హై స్కూల్ చైర్మన్‌గా ఈడంపల్లి మహేష్‌ను అలాగే వైస్ చైర్మన్‌గా పత్రా జయమ్మను కోఆప్షన్ సభ్యులుగా బొబ్బేపల్లి వెంకయ్య, దాసరి శ్రీనివాసులను ఎన్నుకోవడంతో పాటు పాఠశాలలో నూతనంగా ఎన్నికైన చైర్మన్‌ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని ఆయన తెలిపారు. ఆయన వవెంట ఆలూరు విష్ణువర్ధన్ రావు, చిన్నపరెడ్డి దయాకర్ రెడ్డి, మారుబోయిన వెంకటరమణయ్య, ఉప్పల ప్రసాదు, షేక్ మౌలాలి, షేక్ బాబు, ఎడంపల్లి శివ, మేకల శివశంకర్, కె. మధు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పొదలకూరు శ్రీ గంగమ్మ తల్లి కొలుపు మహోత్సవం



**పొదలకూరు, ఆగస్టు 8, ప్రభాతవార్త :** పట్టణంలోని శివాలయం వీధిలో వెలసి, భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతూ, మహా మహిమాన్వితమైన శక్తిగా పూజలందుకుంటున్న శ్రీ గంగమ్మ తల్లి కొలుపు మహోత్సవం ఈ నెల 9వ తేది శుక్రవారం నుంచి 11వ తేది వరకు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వహకులు, యాదవ సోదరులు తెలిపారు. శుక్రవారం ఉదయం 7.30 గంటలకు కుంకుమ పూజ, పుణ్యాహవచనం, అభిషేకం, సహస్రనామార్చన, మధ్యాహ్నం 2 గంటలకు ఆచారం తెలియజేయుట, సాయంత్రం 3 గంటలకు అమ్మవారి పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. 10వ తేది శనివారం ఉదయం 8 గంటలకు అమ్మవారి పూజా కార్యక్రమం ఉదయం 11 గంటలకు పోతురాజు ముగ్గుకి దిష్టి తీర్పు రాత్రి 7 గంటలకు అమ్మవారి గ్రామోత్సవం రంగురంగుల విద్యుదీపాలంకరణలతో, తప్పెట్ల చప్పుళ్లతో, కొమ్ముల వాళ్ళ వాయిద్యములతో, బాణా సంచా వెలుగులలో యాదవ రాజుల వీర తాళ్ళ అడుగులతో గంగమ్మ తల్లి గ్రామోత్సవం అత్యంత వైభవోపేతంగా జరుగుతుందన్నారు. 11వ తేది ఉదయం 7 గంటలకు అమ్మవారి పూజా కార్యక్రమాలు, ఉదయం 11 గంటలకు అమ్మవారికి ముగ్గు దిష్టి తీర్పు, మధ్యాహ్నం 2 గంటలకు బోనాల ఊరేగింపు, మధ్యాహ్నం 2.30 గంటలకు గ్రామ పొంగళ్ళు నిర్వహిస్తారన్నారు. అందువల్ల భక్తులందరు ఈ మూడు రోజులు అత్యంత వైభవంగా జరుగు గంగమ్మ తల్లి కొలుపు మహోత్సవంలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించి, తీర్థప్రసాదాలు స్వీకరించాలని విజ్ఞప్తి చేసారు.

## ఎమ్మెల్యే సహకారంతో స్మశానానికి నూతన శోభ





**కోవూరు,ఆగస్టు 8 ప్రభాతవార్త :** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చొరవతో గుమ్మలదిబ్బ స్మశాన వాటిక సమస్య పూర్తిగా తొలగిపోయింది. ఇటీవల పింఛన్ల పంపిణీ కోసం గుమ్మలదిబ్బ గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి హిందూ స్మశాన వాటిక దుస్థితిపై జనసేన నాయకులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు స్పందించిన ఆమె వారం తిరిగేలోపే గుమ్మలదిబ్బ గ్రామానికి జేసీబీని పంపించి చిట్టడివిలా ఉన్న స్మశాన వాటికలో పూర్తిస్థాయిలో ముళ్లపొదలను తొలగించి శుభ్రం చేసేలా చర్యలు చేపట్టడం పట్ల కోవూరు మండల జనసేన నాయకులు షేక్ అల్తాఫ్, ప్రదీప్, మురహరి, వెంకటేష్, శ్రీనివాసులు.. ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే మాట ఇచ్చారంటే అది నెరవేర్చేదాకా ఊరుకోరు అనే నానుడి కోవూరు ప్రజల్లో బలంగా నాటుకుపోయింది. పాతికేళ్లుగా ఆర్టీసీ బస్సు హారన్ మోగని వవ్వేరు గ్రామస్తులకు యుద్ధప్రాతిపదికన బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు చేపట్టారు. కోవూరులోని సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మూడు లక్షలు వ్యయం చేసి బ్యాటరీ ఇన్వర్టర్లు, మంచినీటి మోటార్‌ను ఏర్పాటు చేసి చిన్నారుల హృదయాల్లో ఎమ్మెల్యే నిలిచిపోయారు. ఇటీవల తమ వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా 430 లక్షలు వ్యయం చేసే ప్రొక్లెయినర్ ఏర్పాటు చేసి సాగునీటి మురుగు కాలువలకు కొత్త రూపు తెచ్చేలా ఎమ్మెల్యే చర్యలు చేపట్టడం పట్ల రైతాంగంతో పాటు కోవూరు ప్రజానీకం ఆమెకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉదయగిరి ఇన్చార్జి సిడిపిఓగా పద్మావతి



**ఉదయగిరి,ఆగస్టు 8,ప్రభాతవార్త:** ఉదయగిరి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఇన్చార్జి సిడిపిఓగా గురువారం పద్మావతి బాధ్యతలు స్వీకరించారు.అనంతసాగరం ఐసిడిఎస్ సిడిపిఓ గా పనిచేస్తున్న ఆమెను జిల్లా అధికారిని హే నా సుజన ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు.దీంతో ఆమె బాధ్యతలు స్వీకరించి మాట్లాడుతూ ఉదయగిరి ప్రాజెక్టు పరిధిలోని సీతారాంపురం ఉదయగిరి దుత్తలూరు వరికుటంపాటు మండలాల్లోని అంగన్వాడి కేంద్రాలు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.కొన్ని కేంద్రాల్లోని అంగన్వాడి కార్యకర్తలు నిబంధనలకు విరుద్ధంగా సెంటర్లలో వ్యవహరిస్తున్నారని అలాంటివారు ఉన్నతాధికారులు సూచనల మేరకు సెంటర్లను సజావుగా నిర్వహించాలని లేనిపక్షంలో చర్యలు తప్పవని అన్నారు.ముఖ్యంగా కొంతమంది సూపర్వైజర్ల అండతో కొన్ని సెంటర్లు సమయపాలన సక్రమంగా నిర్వహించకుండా ఉన్నాయని పలురు ఆరోపణలు చేస్తూ తమ దృష్టికి తీసుకొచ్చారని సెంటర్ల నిర్వాణ ఖచ్చితమైన సమయపాలనలో జరగాలని ఆదేశాలు జారీ చేస్తున్నట్లు తెలిపారు.కేంద్రాల నిర్వహణలో అంగన్వాడీ కార్యకర్తలు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారుజీ కార్యక్రమంలో సూపర్వైజర్ తేజస్విని పాల్గొన్నారు.

## అకారణంగా టిడిపి పార్టీని నిందిస్తే ఒప్పకోము



**ఉదయగిరి,ఆగష్టు 2,ప్రభాతవార్త:** దుత్తలూరు మండలం నందిపాడు గ్రామంలో సర్వేనెంబర్ 228 లో గల స్థల వివాద విషయమై గౌరవనీయులు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఉదయగిరి నియో జకవర్గ ఇన్చార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి మండల వెంకటేశ్వర్లు చెప్పిన అబద్ధపు వివరణను తెలుసుకోకుండా రావడం దురదృ ష్టకరమని అన్నారు.ఉండేలు గురావరెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని వచ్చిన అధికారులను బెదిరిస్తూ అనేక రకమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్న అతని మీద చర్య తీసుకోకుండా అడ్డుకోవడం కరెక్ట్ కాదని అన్నారు.ఫారెస్ట్ డిపార్ట్మెంటుకు చెందిన భూమిని తన సొంత భూమిగా భావించి భూమి కొన్న కొనుగోలుదారుడికి డబ్బులు ఇవ్వకుండా అతనిని ఇబ్బంది పెడుతున్న మండల వెంకటేశ్వర్లు అడిగిన వారి మీద కక్ష పూరిత కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని అన్నారు.న్యాయపరమైన విషయాలలో తొందరపడకుండా ఇతరుల మీద అభియోగం చేసేముందు పెద్దలు ఆలోచించి నిర్ణయం తీసుకుంటే మంచిదని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో దుత్తలూరు మండల టిడిపి కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యాకమిటీ ఎన్నికల్లో 57 పాఠశాలలో టీడీపీ కైవసం



**దగదర్తి, ఆగష్టు 8, ప్రభాతవార్త :** దగదర్తి మండలంలో జరిగిన విద్య కమిటీ ఎన్నికల్లో మాలేపాటి సుబ్బానాయుడు వారి సోదరులు రవీంద్ర నాయుడు ఆదేశాల మేరకు మండలంలోని జడ్పీహెచ్ స్కూల్స్, ప్రైమరీ స్కూల్ మొత్తం 57 స్కూల్‌కు వారి తనయుడు మాలపాటి భానుచందర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కేవసం చేసుకుంది. భానుచందర్ చైర్మన్, వైస్ చైర్మన్‌లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాలేపాటి సుధాకర్, కంచర్ల కృష్ణ, కంచర్ల వెంకటేశ్వర్లు, వట్టిగుంట గోపాల్, వినయ్ కుమార్, ముప్పాళ్ళ సురేష్ తదితరులు పాల్గొన్నారు.






## ప్రశాంతగా విద్యా కమిటి ఎన్నికలు



**వెంకటాచలం ఆగస్టు 8 ప్రభాతవార్త :** వెంకటాచలం మండలంలోని మెత్తం 82 పాఠశాలకు సంబదించిన విద్యా కమిటి ఎన్నికల గురువారం ప్రశాంతగా నిర్వహిచారు.ఉదయ నుంచి పాఠశాల వద్దకు విద్యా కమిటి ఎన్నికలపై విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకోని ప్రదానోప్యాయదాయలు,చెర్మన్,వైస్ చెర్మన్,నెంబర్‌లను ఎంపీక చేశారు.రెండు పాఠశాలకు మినహ మిగిలిన పాఠశాలలో విద్యా కమిటి ఎన్నికల నిర్వహిచినట్లు ఎంఈవో తెలిపారు.గూడ్లూరువారిపాళెంలో ఎలక్షన్‌కు సంబదించిన తల్లి దండ్రులకు ఎంఈవో వివరించారు.నిడిగుంటపాళెం పాళెంలో కూటమి అభ్యర్దులుగా హైస్కూల్ చెర్మన్ గిర్రి సునీత, మెయిన్ స్కూల్‌కు కాసూరు నీరజ, పాటిమీద హరిజవాడకు గిర్రి అలేఖ్య, చవట హరిజనవాడకు కుదురు వెంకటరమణమ్మ, దర్బలమిట్టకు చెంతటి స్పందన ఎన్నుకున్నారు.కుంచె శ్రీనివాసులు యాదవ్ ఆద్వర్యంలో కూటమి అభ్యర్దులు విద్యా కమిటి ఎన్నికలు నిర్వహించారు.చెర్మన్ అందరు కలిసి కుంచె శ్రీనివాసులు యాదవ్ శుభాక్షాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర అభివృద్ధి కొరకు పలువురు మంత్రులను కలిసిన సంస్థ ప్రతినిధులు



**ఉదయగిరి,ఆగష్టు 8,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం అండ్ కల్చర్ మినిస్టర్ ను కలిసిన రాష్ట్ర స్వచ్ఛంద సేవ సంస్థల సమాఖ్య,ప్రతినిధులు వెలగపూడి సచివాలయంలో శ్రీ కందుల దుర్గేష్ టూరిజం కల్చరల్ మినిస్టర్ ను రాష్ట్ర స్వచ్ఛంద సేవ సంస్థల సమాఖ్య,ప్రతినిధులు కలిసి చాలా సంవత్సరాల నుండి ఎన్జీవోలు అటవీ సంరక్షణ,మహజళ అభివృద్ధి కార్యక్రమాలు,చిన్నపిల్లల అభివృద్ధి కార్యక్రమాలు, జాతీయ గ్రామీణ ఉపాధి పథకం,జల్జీవన్ మెషిన్,చెరువుల అభివృద్ధిపై కార్యక్రమాలు,సేంద్రియ వ్యవసాయంపై అవగాహన సదస్సులు నిర్మూలిస్తూ పేద ప్రజలతో పనిచేస్తున్నారని ప్రభుత్వం తరఫున కలిసి పనిచేయుటకు మంత్రితో మాట్లాడి,డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ గారితో,మాట్లాడి త్వరలో రాష్ట్ర స్వచ్ఛంద సేవసంస్థల,సమావేశం ఏర్పాటు చేయిస్తాని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్వచ్ఛంద సేవా సంస్థల సమైక్య,రాష్ట్ర అధ్యక్షులు పి.వి రమణయ్య,రాష్ట్ర కార్యదర్శి పి ప్రకాష్,అడ్వైజర్ రాష్ట్ర అడ్వైజర్ సలహాదారు,మామిడిపల్లి బాలగంగధార్ తిలక్ పాల్గొన్నారు.

## తహసిల్దారును కలిసిన మండల బిజెపి నాయకులు



**చేజర్ల ఆగస్టు 8 ప్రభాతవార్త :** చేజర్ల మండలం నూతన తహసిల్దారు ఏవి రమణారావును గురువారం చేజర్ల మండలం బిజెపినాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా స్దానిక తహసిల్దారు కార్యాలయంలో ఆయనను కలిసి శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతు మండలంలో ఉన్నటువంటి రెవిన్యూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎన్నె సంవత్సరాల నుండి రెవిన్యూ సమస్యలు పరిష్కారానికి నోచుకోకుండా వున్నాయని వారిని ఆయన దృష్టికి తీసుకొని వెళ్లారు.ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కుంకు బాలయ్యానాయుడు , బత్తల కృష్ణయ్య, తెల్లపాటి వెంకటరామానాయుడు, కామంచి భద్రయ్య,కోటిరెడ్డి, తదితరులున్నారు.

## ప్రశాంతంగా పెనుబల్లి హైస్కూల్ ఎన్నికలు



**బుచ్చి ఆగస్టు 8 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పెనుబల్లి హైస్కూల్‌లో విద్యాకమీటి ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. చైర్మన్‌గా కోసూరు గోపి,చైర్మన్‌గా గుది సుమతి, కో ఆప్షన్ మెంబర్స్‌గా ఎల్లసిరి నారాయణ, నాగార్జున, ఎన్నికయ్యారు. ఎన్నికలు సజావుగా నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు అనంత కృష్ణను గ్రామ సర్పంచ్ ఓడా పెంచలయ్య,ఎంపిటిసి సభ్యులు చేవూరు వినయ్‌నారాయణ అభినందించారు. ఈకార్యక్రమంలో టిడిపినాయకులు ఉప్పల మహేంద్ర, సురేంద్ర, జొన్నవాడ ప్రసాద్, సురేష్‌రెడ్డి,నారాయణ సుబ్బయ్య, చినబాబు, కాజామొహుద్దీన్, శ్రీను,కృష్ణయ్య, తదితరులున్నారు.

## గడువులోగా లక్ష్యాన్ని సాధిస్తాం



**బుచ్చి ఆగస్టు 8 ప్రభాతవార్త :** వంద రోజుల్లో లక్ష్యంగా పన్నులను వసూలు చేయడంలో బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని సంబందిత అధికారులు,సచివాలయ సిబ్బంది కీలక పాత్ర పోషించడం జరిగిందని అన్నారు. పన్నుల వసూళ్ళలలో వెనుకబడిన నగరపాలక పంచాయితీని ముందుకు తీసుకొని వెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మూడు నెలల పూర్తుగా లక్ష్యాన్ని చేరుకునేలా పటిష్ట కార్యచరణను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా అవగాహనతో వ్యవహారిస్తున్నారని కమీషనర్ తెలిపారు. మున్సిఫాల్టీకి పన్నులు సక్రమంగా వస్తే నగర పాలక పంచాయితీ కూడా ముందుకు వెళుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.